
# కరీంనగర్ వార్త



శుక్రవారం 6, జనవరి 2023 | 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి



8లో...



## ఇంట్లో గెలువనోళ్లు రచ్చ గెలుస్తారా?

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీలో నాయకులు ఎవరు ఎవరికి అందడం లేదు. క్రమశిక్షణకు మారు పేరైన భాజాపాలో ఎక్కడ లేని నాయకత్వ లక్షణాలు రామగుండంలోనే కనిపిస్తుంది. దేశంలోని ప్రజలకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రత్నామ్నాయ ప్రభుత్వంగా మేము చూపిస్తామని చెప్పి నేడు దేశ వ్యాప్తంగా 19 రాష్ట్రాలలో సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. భారతీయ జనతా పార్టీలో రామగుండం నుంచి అన్ని విభాగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ప్రభారికే సూచనలు చేసిన సీనియర్లు

రామగుండం భాజాపాలో ఎవరికి వారే లీడర్లు

2 లో..

### ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాకే ప్రభుత్వ ఆసుపత్రిలో

## మెరుగైన వైద్య సేవలు



### వైద్య, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు

16 లో..


**ధర్మపురి, ప్రభాతవార్త :** గత ప్రభుత్వాల పాలనలో ప్రభుత్వాసుపత్రిలో మామూలు వైద్య సేవలు సైతం లభించేవి కావని, పేద ప్రజలకు ఏ చిన్న రోగం వచ్చినా జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వైద్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ధర్మపురి మండల కేంద్రాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సీజన్ సెంటర్, డయాలసిస్ సెంటర్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ప్రారంభించారు.

### నెంబర్ వన్‌గా నిలిచిన

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్

91.5 పిఎల్ఎఫ్‌తో ప్రతిభ చాటిన ఎస్టీపీపీ

అభినందనలు తెలిపిన సింగరేణి సిఅండ్ఎండి



2లో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్ఎఫ్) సాధించి ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికాంతానికి (ఏప్రిల్ నుంచి డిసెంబర్ 31 నాటికి) మరోసారి దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటింది.

2లో...

### పోర్ స్టార్ రేటింగ్ కేటగిరీలో

## రాజన్న సిరిసిల్ల జిల్లాకు అగ్రస్థానం

- స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 కింద డిసెంబర్‌లో హై అచీవ్మెంట్
- కేంద్ర ప్రభుత్వ తాగునీరు - పారిశుద్య మంత్రిత్వ శాఖ జిల్లా అధికారులకు ప్రశంస
- జాతీయ స్థాయిలో తెలంగాణ మళ్ళీ అగ్రస్థానంలో నిలిచింది : మంత్రి కేటీఆర్



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 05, ప్రభాతవార్త:** స్వచ్ఛ బారత్ మిషన్ (గ్రామీణ)లో బాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 డిసెంబర్ మాసంలో ఇచ్చిన పారామీటర్ల ఆధారంగా దేశంలోనే మన జిల్లాకు 4 స్టార్ ర్యాంకింగ్ కేటగిరీలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 ర్యాంకింగ్‌లో నవంబర్ 2022లోనూ రాజన్న సిరిసిల్ల జిల్లా దేశంలోనే ప్రథమ స్థానం దక్కగా తాజాగా డిసెంబర్ మాసంలోనూ ఆ మార్క్‌ను నిలబెట్టుకుంది.

# ఇంట్ల గెలువనోళ్లు రచ్చ నేడ గెలుస్తారు?

మొదటి పేజీ తరువాయి...

అయితే అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉన్న వారని కూడా చెప్పవచ్చు. భాజాపాలోనే సంవత్సరాల తరబడి కొనసాగి ఇతర రాజకీయ పార్టీలలో చేరి ఆయా పార్టీల ప్రాతినిధ్య స్థాయికి ప్రజాప్రతినిధులుగా ప్రజల చేతిలో ఎమ్మెల్యేగా ఎన్నుకోబడ్డారు. స్వల్ప ఓట్ల తేడాతో రోడిపోయారంటే నిజానికి ఎంతటి వారికైనా సమవుజ్జులేనని చెప్పక తప్పదు. మరి అంతటి సామర్థ్యం కలిగి ఉన్న వారు ఇక్కడ నెలకొన్న ప్రత్యేక పరిస్థితులు ఎలా ఏర్పడ్డాయి అనే చర్చ కూడా వస్తుంది. ఇంకొక కఠోర వాస్తవం ఏమిటంటే ఇందులో సంఘ్ పరివార్ నుంచి వచ్చిన వారున్నారు. సమర్థవంతమైన నాయకులు ఉన్నప్పటికీ ఇక్కడ మున్సిపాలిటీలో పోటీ చేయగా కేవలం పది, పదకొండు ఓట్లు మాత్రమే సాధించడం, ఎమ్మెల్యే సీటుకు పోటీ పడితే కేవలం 1500 ఓట్లు మాత్రమే ఎందుకు వస్తున్నాయన్న ఆసక్తి గల చర్చ ప్రజలలో కూడా వస్తుంది. ప్రచారంలో ఏ మాత్రం లోపం లేకుండా బాధ్యతలు నిర్వహించిన ఫలితాలు ఇలా ఎందుకు వస్తున్నాయి అని కూడా విశ్లేషణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక తాజాగా బుధవారం నాడు స్థానికంగా బలమైన శక్తిగా ఎదగాలని రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి హాజరైన ప్రభారికి ఒక ప్రత్యేక అనుభవం ఎదురైంది. ఇక్కడి సీనియర్ కార్యకర్తలు దాదాపు 30 మంది కలిసి ఆ ప్రభారికే ఒక సలహా ఇచ్చారు. ఇక్కడ నాయకులందరిని ఐక్యం చేయాలని వారు కోరిన కోరిక. ఇక్కడి ప్రజలు మార్పును కోరుతున్నారు. ప్రజలు, కార్మిక వర్గం



భాజాపా వైపు అత్యంత ఆసక్తిగా చూస్తున్నారు. వారి దరగ్గరికి భాజాపా పార్టీ పోవడం లేదు. నాయకుల మధ్య ఉన్న విబేధాలు ఏమిటో తెలుసుకొని వారిని ఐక్యం చేయండి అని ఆ బాధ్యున్ని సీనియర్ కార్యకర్తలు కోరారు. నాయకుల పరిస్థితులు మార్చేందుకు ప్రయత్నం చేయండని వారు సూచించారు. ఎందుకంటే నాయకుల మధ్య చిన్న చిన్న విబేధాలు విష వృక్షాలుగా బలపడిన వారి అభిప్రాయాలు నవరించమని అభ్యర్థించారు. ప్రజలు సిద్ధంగా ఉన్న ఈ ప్రాంతంలో నియోజక వర్గ స్థాయి బాధ్యతలు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందేనని పలువురు ఎదురు చూస్తున్నారు.

# నెంబర్ వన్‌గా నిలిచిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్

మొదటి పేజీ తరువాయి...





సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు రూపొందించిన దేశంలోని అత్యుత్తమ 25 థర్మల్ విద్యుత్ కేంద్రాల జాబితాలో అత్యధికంగా 91.15 శాతం పిఎల్ఎఫ్‌తో సింగరేణి థర్మల్ ప్లాంట్ నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. దేశంలో గల సుమారు 250కి పైగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ థర్మల్ విద్యుత్ కేంద్రాల పిఎల్ఎఫ్‌లను దాటి సింగరేణి థర్మల్ ప్లాంట్ ఈ స్థానాన్ని అందుకోవడం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇది రెండోసారి. దీనిపై సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ తన హర్షం ప్రకటిస్తూ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన తమ సంస్థ జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం తమకెంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

## ఫోర్ స్టార్ రేటింగ్ కేటగిరీలో
# రాజన్న సిరిసిల్ల జిల్లాకు అగ్రస్థానం

మొదటి పేజీ తరువాయి...

అన్ని గ్రామాలను ఒడిఎఫ్ ప్లస్ కేటగిరీలో మోడల్ గ్రామాలుగా డిక్లర్ చేసినందుకు గాను దేశంలోనే రాజన్న సిరిసిల్ల మొదటి స్థానం దక్కించుకున్నది. గృహ స్థాయిలో మరుగుదొడ్ల నిర్మించుకుని ఉపయోగించుకోవడం, అన్ని సంస్థలలో మరుగుదొడ్ల వినియోగం, గ్రామాలలో తడి పొడి చెత్త సక్రమ నిర్వహణ, కంపోస్ట్ షెడ్ల వినియోగం, అన్ని గ్రామాలలో మురుగు నీటి నిర్వహణ, అన్ని గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దడం, ప్రతి గ్రామంలో పారిశుద్యంకు సంబంధించి వాల్ పెయింటింగ్ ఏర్పర్చడం జరిగింది. ఈ అవార్డు మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి, గ్రామీణాభివృద్ధి అధికారి గౌతం రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి మదన్ మోహన్ అన్ని మండలాల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయితీ అధికారులు, డివిజనల్ పంచాయితీ అధికారులు కృషి ఫలితంగానే ఈ అవార్డు వచ్చింది.

**ఇదే స్ఫూర్తితో పని చేయాలి : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

స్వచ్ఛ సర్వేక్షన్ మాసంలో 4 స్టార్ కేటగిరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు దేశంలోనే మొదటి స్థానం దక్కడం ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది కృషి ఫలితమేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, డిఆర్‌డిఓ, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయితీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, పారిశుద్య సిబ్బంది, కార్మికులు అందరికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పని చేసునత స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023లో అగ్రభాగాన నిలుపాలని పెర్కోన్నారు.

**జిల్లా అధికారులను ప్రశంసించిన కేంద్ర ప్రభుత్వ తాగునీరు : పారిశుద్య మంత్రిత్వ శాఖ**

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 కింద డిసెంబర్ మాసంలో 4 స్టార్ కేటగిరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు దేశంలోనే మొదటి స్థానం సాధించిన విషయాన్ని తెలుపుతూ కేంద్ర ప్రభుత్వ తాగునీరు-పారిశుద్య మంత్రిత్వ శాఖ (డిడిడబ్ల్యుఎస్) తన ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, కరీంనగర్, పెద్దపల్లి జిల్లా అధికారులను ప్రశంసిసూనత వెల్‌డన్ అంటూ అభినందిస్తూ అధికారిక ట్విట్టర్ హండిల్‌లో పోస్ట్ చేసింది.

**జాతీయ స్థాయిలో తెలంగాణ మళ్ళీ అగ్రస్థానంలో నిలిచింది మంత్రి కెటిఆర్:** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ డిసెంబర్ ర్యాంకింగ్‌లో దేశంలోనే మొదటి స్థానాల్లో మూడు తెలంగాణ జిల్లాలే నిలువడం పట్ల మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 డిసెంబర్ మాసంలో ఇచ్చిన పారమీటర్ల ఆధారంగా దేశంలోనే 4 స్టార్ ర్యాంకింగ్ కేటగిరీలో టాప్ మూడు జిల్లాలు తెలంగాణవేనని తెలంగాణ


KTR
@KTRTRS

Telangana tops again 👏

All of the Top 3 districts in #SwachhSurvekshanGrameen2023 are from #Telangana

Many Congratulations to Panchayat Raj Minister @DayakarRao2019 Garu and his department 👍

Special congratulations to @Collector_RSL @Collector_KNR and @Collector_PDPL

Swachh Bharat I #AzadiKaAmritMa... · 6h
Top 3 High Achiever districts under #SwachhSurvekshanGrameen2023 in 4 Star ⭐⭐⭐⭐ Category in December 2022 are from #Telangana
1st Rajanna Sircilla
2nd Karimnagar
3rd Peddapalli

Well done 👍
#SBMG #SSG2023
@gssjodhpur @prahladspatel @mahajan_vini

మళ్ళీ అగ్రస్థానంలో నిలిచిందంటూ మంత్రి ట్వీట్ చేశారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎరబెల్లి దయాకర్ రావు, పంచాయితీ శాఖ అధికారులు, సిబ్బందికి, రాజన్న సిరిసిల్ల జిల్లా, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# మినీ మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
## ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో గురువారం మినీ మేడారం జాతర పనులపై జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్ లతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడారం భక్తుల సంఖ్య పెరుగుతుందని, మినీ మేడారం జాతరకు 4 లక్షల నుండి 5 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని, జాతరకు రూ. 2 కోట్ల 8 లక్షలు కలెక్టర్ ప్రతిపాదనలు పంపారని మంత్రి తెలిపారు. మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల సౌకర్యాలు ప్రభుత్వం తరపున కల్పించనున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య మినీ మేడారం జాతర నిర్వహణపై అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మేడారంలో భక్తులకు మంచినీటి సదుపాయంతో పాటు ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్లు మేడారంలో శానిటైజర్‌తో పాటు మేడారం పరిసర ప్రాంతాలను మేడారం గద్దెల వద్ద శుచి, శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధ్వంసమైన రోడ్లకు పనులు ప్రారంభించాలని, అనుమతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు నిర్లక్ష్యం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొండాపూర్, ఐలాపూర్ వంటి ప్రాంతాల్లో జరిగే మినీ జాతర ఏర్పాట్లకు ప్రభుత్వం తరపున దేవదాయం శాఖ తరపున నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద చలువ పందిర్లు, ఏర్పాటు చేసి మ్యాటింగ్ చేయాలని, బంతిపూల దండలతో అలంకరణ చేయాలని మంత్రి సూచించారు. అనంతరం జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల పట్టాల పత్రాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేశ్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా రైతు సమన్వయం సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, డిఆర్‌ఓ కె. రమాదేవి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య, డిపిఓ వెంకయ్య, మేడారం పూజారులు సిద్దబోయిన జగ్గారావు, కాక కిరణ్, సమ్మక్క సారలమ్మ పూజారులు వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశ్రీ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

**జగిత్యాల,ప్రభాతవార్త :** కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ జగిత్యాల అధినేత గుండేటి రాజు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక కృష్ణానగర్ సాయిబాబా ఆలయంలో జగిత్యాలకు ప్రముఖ దంత వైద్యులు కళ్యాణ్‌కుమార్,న్యాయవాది చిలుకమర్రి మదన్‌మోహన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,ఆలయ ధర్మకర్తలు నాగుల కిషన్‌గౌడ్,మారం కైలాసం, అయిల్నేని రాంకిషన్,గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, రావు, పంజాల తిరుపతి గౌడ్,కంచి కిషన్,తవుటు రవిచంద్రం,ఆలయ పూజారి వేణు మాధవచార్య తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్ షిప్, ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ విద్యార్థులు ముఖ్యమంత్రి ఓవర్ సీస్ పథకం కింద స్కాలర్ సిప్, ఆర్థిక సహాయం కోసం పేద మైనారిటీస్ విద్యార్థులు విదేశీ యూనివర్సిటీలలో చదివేందుకు పోస్టు గ్రాడ్యుయేట్ చేసేందుకు, పిజిలో 60శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదివేందుకు ఆగస్టు 01, 2022 నుంచి డిసెంబర్ 31, 2022 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ తీసుకున్న మైనారిటీ విద్యార్థులు ఆన్‌లైన్ఓ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మెరాజ్ మహ్మాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఈ నెల 23 సాయంత్రం 5గంటల



లోపని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సహా మూడు జతల జిరాక్స్ ప్రతులతో జనవరి 31న సాయంత్రం 5గంటల లోపు జిల ఆల మైనారిస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో సమ ర్పించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ హైదరాబాద్ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో ముస్లింలు, సిక్కులు, పార్శీలు, బౌద్ధులు, జైనులకు కేటగిరి 1, 2 కింద సబ్సిడీ రుణాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం కోసం బ్యాంక్ లింక్డ్ సబ్సిడీ స్కీమ్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మైనారిటీ కమ్యూనిటీల ఆర్థికాభివృద్ధి, సాధారణ అభ్యున్నతి కోసం వ్యాపార యూనిట్ల ఏర్పాటు, అభివృద్ధి కోసం జిల్లాలోని అర్హులైన, ఆసక్తి గల నిరుద్యో మైనారిటీల నుంచి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుకు ఈ నెల 9 వరకు పొడగించడం జరిగిందని తెలిపారు.

## రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యేలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్.వేణుగోపాల్ చారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్.వేణుగోపాల్ చారిని కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు చివరి తేది జనవరి 31

### -- ఎంఈవో రాజయ్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 3,4,5 వ తరగతి చదివి ఉండాలని ప్రస్తుతం ప్రభుత్వ, ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతూ ఉండాలని విద్యార్థి 1.5.2011 నుండి 30.04.2013 మధ్య కాలంలో జన్మించి ఉండాలని, జవహర్ నవోదయ విద్యాలయం చొప్పదండి లో 2023 - 24 సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది జనవరి 31.2023, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వాహణ 29.04.2023 ఉంటుందని ఎంఈవో ఆరెపల్లి రాజయ్య తెలిపారు.

## నూతన బోర్వెల్ ప్రారంభించిన ఎంపిపి రేణుకా దేవి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపిపి నిధులతో బోర్వెల్ ను ఎంపిపి కునారపు రేణుక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... తన ఎంపిపి నిధులతో గ్రామ పంచాయతీ అవసరాల కోసం బోర్వెల్ వేయించమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, సూపరింటెండెంట్ శ్రీధర్, సర్పంచ్ పోతుగంటి రమ, ఉప సర్పంచ్ వీరవేణి రమేష్, వార్డు మెంబర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయబావిలో పడి చేనేత కార్మికుడి మృతి

### -వరంగల్ జిల్లా వాసిగా గుర్తింపు
### -సిరిసిల్లలో పని,పలిమక్త బావిలో పడి మృతి పై అనుమానాలు
### -అన్ని కోణాల్లో విచారణ చేస్తామన్న ఎస్ఐ రమాకాంత్

కోనరావు పేట,ప్రభావార్త



కోనరావుపేట మండలం పలిమక్త గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పడి చేనేత కార్మికుడు మృతి చెందినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా పరకాల మండలం సాయింపేట గ్రామానికి చెందిన గడ్డం వెంకటాచలం(58) అనే చేనేత కార్మికుడు వ్యవసాయబావిలో పడి మృతి చెందాడని తెలిపాడు.వెంకటాచలం సిరిసిల్లలో చేనేత కార్మికుడిగా పని చేసేందుకు వలస వచ్చినట్లు గుర్తించామన్నారు. కాని పలిమక్త గ్రామానికి ఎందుకు వచ్చాడనీ, బావిలో పడి ఎలా మృతి చెందాడనే కోణంలో పూర్తి దర్యాప్తు చేస్తామన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కానీ వెంకటాచలం సిరిసిల్లకు నుంచి పల్లిమక్తకు ఎందుకు వచ్చాడనీ, ఎవరైనా వెంకటాచలం చంపి బావిలో పడేశారా.. లేదా మృతునికి మానసికస్థితి సరిగ్గా ఉందా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

## 46వ డివిజన్‌లో కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### - శిబిరాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ సీనియర్ నేత పాతపల్లి ఎల్లయ్య యాదవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ కాకతీయనగర్‌లో శ్రీ శ్రీనివాస జనరల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి సమస్యలతో బాధ పడుతున్న వారికి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ భవ్య పరీక్షలను నిర్వహించారు. డివిజన్‌లో ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని, ఇలాంటి మరో వైద్య శిబిరాలను డివిజన్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా లేని ప్రజలు ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్, షాహీద్, అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలున్నారు.

# నేరాలు-దారుణాలు

## బైక్ ర్యాలీకి తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రం నుండి రాజారాంపల్లిలో ఆరోగ్యమంత్రి హరీష్‌రావుకు స్వాగతం పలికేందుకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ నాయకులు గురువారం మధ్యాహ్నం బైక్ ర్యాలీ విజయవంతం చేసేందుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, రైతు బంధుసమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు గోలి సురేందర్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్, ఉప్పులంచ లక్ష్మణ్, గుర్రం తిరుపతి రెడ్డి, సోల్లేటి సంతోస్, గండ్ర ప్రవీన్ రావు, కంబల్ల తిరుపతి, విజయ్ యాదవ్, బోగ లక్ష్మీనారయణ తదితరులు తరలివెళ్లారు.

## అనారోగ్యంతో మహిళా మృతి

### -- సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి లక్ష్మి గురువారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, ఉయ్యాల రాజులు మృతురాలి ఇంటికి చేరుకుని మృతికి గల కారణాలు తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి, దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు 2వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.

## గోదావరిఖని బస్టాండ్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

### - ఆర్టీసీ చైర్మన్‌ను కోరిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని బస్టాండ్ అభివృద్ధికి నిధులు కేటా యించాలని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హైదరా బాద్‌లో కలిసి విన్న వించారు. బస్టాండ్‌లో ప్రజలకు వసతుల కల్పనకు తగిన సౌకర్యాల ఏర్పాటుకు నిధులు కేటా యించాలని, గోదావరిఖనిలో 600 మంది ఆర్టీసీ కార్మికులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఉన్నారని, వారి కుటుంబాలోల శుభ కార్యాల కోసం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నిర్వహణ కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ ద్వారా కల్యాణ మండపం నిర్మాణం చేస్తే కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల కోసం కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణకై బీజేపీతో తాడో పేడో తేల్చుకుందాం

## పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించకపోతే బీజేపీ నేతలు మాదిగల వద్దకు రావద్దు ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ



మానకొండూర్, ప్రభాతవార్త :

బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని నమ్మించి, ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా ద్రోహం చేసిన బీజేపీ పార్టీతో తాడో పేడో తేల్చుకుందామని యావత్తు మాదిక జాతి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మానకొండూర్ మండల నియోజకవర్గ సదస్సు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి తుంగ ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు బీజేపీ ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం కళ్లు తెరిచి చిత్తశుద్ధితో పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లు ఆమోదించితేనే మాదిగ జాతి బీజేపీ మద్దతు పలుకుతామని లేదంటే ఆ పార్టీ నాయకులు మావద్దకు రావద్దని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించేవరకు మాదిగ జాతి బిడ్డలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బుర్ర బిక్షపతిమాదిగ, జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్‌మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర సతీష్‌మాదిగ, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్‌మాదిగ, రాపాక రాజేశ్వర్, గుండేటి తిరుపతి, రాపాక ఎల్లయ్య, కొమ్మగళ్ళ శ్రీనివాస్, రాపాక శ్రీనివాస్, రాపాక మహేష్, రాపాక పవన్, పార్నంది అరవింద్, రాపాక అనిల్, రాపాక కొండయ్య, కొమ్మగళ్ల ప్రశాంత్, రాపాక ప్రవీణ్, రాపాక ఈశ్వర్, అనిల్, రాపాక రంగస్వామి, రాపాక సుభాష్, రాపాక ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ సీనీయర్ నాయకులు పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజా సేవకే, ప్రజల శ్రేయాస్సు కోసం పని చేసే నాయకులను అని కొనియడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్రరాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, నాయకులు ఒరుగల శ్రీనివాస్, ఆకుల విష్ణు, పటేల్ సత్యానారయణ రెడ్డి, తోట మల్లేశం, మద్దెల సుధీర్, ప్రవీన్‌కుమార్, సుంకరి రవి, శ్రీరాం అంజయ్య, సత్యం, రమేష్ గౌడ్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీకి ఓడీఎఫ్ అవార్డు

కోరుట్ల, ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా బహిరంగ మల, మూత్ర విసర్జన చేయని మున్సిపాలిటీలలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాలచే సర్వే నిర్వహించి, అట్టి బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేదించిన మున్సిపాలిటీలకు అవార్డు అందజేస్తుంది. అందులో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీకి ఓడీఎఫ్++ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డు ఎంసీహెచ్‌ఆర్‌డీ హైదరాబాద్‌లోని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎన్.సత్యనారాయణ చేతుల మీదుగా అదనపు కలెక్టర్ మంద మకరంద, కోరుట్ల మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్‌లు అందుకున్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన నూనె రాజనర్సు గురువారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. రాజనర్సు పనుల నిమిత్తం ముత్తారంకు వెళ్లి ఓడేడు గ్రామానికి తిరుగు ప్రయాణంలో కాసర్లగడ్డ ఎస్సీ కాలనీ ప్రధాన రహాదారిపై ఒక్కసారిగా వాహనంపై నియంత్రణ కోల్పోయి అదుపు తప్పి కిందపడిపోయాడు. దీంతో రాజనర్సు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ రాజనర్సును అంబులెన్స్‌లో ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు.

## పద్మశాలి సేవా సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం భవనంలో పద్మశాలి జిల్లా క్యాలెండర్ 2023 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ కొడిమ్యాల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కార్యవర్గం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం పాల్గొని జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది, అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా అన్ని కార్యక్రమాలు సభ్యుల అందర్నీ కలుపుకొని ఐక్యంగా ఉండాలని రాబోయే మార్కండేయ జయంతి గాని మరిన్ని కార్యక్రమాలు అన్ని పెద్దగా ఘనంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమాలు కాకుండా పద్మశాలీలకు సభ్యులకు ఎలాంటి సమస్యలు కుల సభ్యులకు వచ్చినా మనవాళ్ళు అందరు కలిసి సహాయం చేయాలని అందరూ కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాలని మనందరం పద్మశాలి ఐక్యత చాటాలని అందరికీ తెలియజేశారు, పద్మశాలీలు అందరూ ఒక తాటిపైకి రావాలని మనమందరం అనుకుంటే సాధించలేనిది లేదని సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, జైమార్కండేయ జైజైమార్కండేయ అంటూ నినాదాలు చేశారు.

## కోరుట్ల- సంగెం గ్రామాల మధ్య బ్రిడ్జీ పూర్తి చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణం నుండి సంగెం గ్రామానికి వెళ్లేందుకు వాగుపై ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జీ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ మంత్రి హరీష్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఈ వంతెనకు శ్రీకారం చుట్టి ఫిల్లర్స్ నిర్మించి వదిలేశారని, ఈ బ్రిడ్జీనిర్మాణం జరిగితే నాగులపేట్, తక్కల్లపల్లి, బొమ్మెన గ్రామాలకు దూరం తగ్గుతుందన్నారు. వాగుకు అవతలి వైపు కోరుట్లకు చెందిన సుమారు 5వందల ఎకరాల భూమి ఉందని, నిత్యం రైతులు వాగు దాటి వెళ్లి వ్యవసాయం చేసుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో వర్షాలకు వాగు పొంగుతుండడంతో రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, రాధ, ముక్రం, మహేష్, రాంబాబు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## మృతురాలు కుటుంబానికి పుట్ట మధు ఓదార్పు

రామగిరి, జనవరి05, ప్రభాతవార్త



మండలంలోని లద్నాపూర్ గ్రామంకు చెందిన నూనె రాజమ్మ ఇటీవలే మరణించింది కాగా గురువారం జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ పరామర్శించి కుటుంబంను ఓదార్చారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని తద్నాపూర్ గ్రామంకు చెందిన సామాజికవేత్త, ప్రముఖ రచయిత్రి నూనె రాజేశం తల్లి నూనె రాజమ్మ మరణించిన క్రమంలో వారి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి సానుభూతిని వ్యక్తం చేశారు.

**బాధితునికి ఓదార్పు.. న్యాయం చేస్తానని పుట్ట మధు హామీ**

సింగరేణి సంస్థ ఆర్జీ2 ఏరియాలోని ప్రైయివేట్ ఓబి కంపెనీలో ఇటీవలే జరిగిన ఓల్వా ప్రమాదంలో కాలుకోల్పోయిన ఆపరేటర్ సిరిపురం శ్రీనివాస్‌కు సెంటీనరీకాలనీలో జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ఓదార్పునిచ్చారు. ఆయనకు కంపెనీ నుంచి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈవేర్వురు కార్యక్రమాల్లో ఆయన వేంట లద్నాపూర్ సర్పంచ్ బడికెట విజయ, ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణగౌడ్, బడికెల శ్రీనివాస్, కిరణ్, తదితరులున్నారు.


## నేడు సర్వసభ్య సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించునట్లు ఎంపీడీఓ నీరజ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి సర్పంచులు,ఎంపీటీసీలు,పీఏసీఎస్ చైర్మెన్లు, కోఆప్షన్ సభ్యులు,అధికారులు, సకాలంలో హాజరు కావాలని కోరారు.

## జీవన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త



మాజీ మంత్రి, ఎమైల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా జగిత్యాలలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజంలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేదలకు దుప్పట్లు పంపిణీ**

ఎమైల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ నాయకులు స్థాయి సాయిబాబా ఆయంలో పూజలు నిర్వహించి, యాచకులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాంధవుడు, బడుగు, బలహీన వర్గాల నాయకుడు జీవన్‌రెడ్డి అనునిత్య ప్రజల మధ్య ఉంటూ, ప్రజా శ్రేయస్సుకై పాటుపడు తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వాకిటి సత్యంరెడ్డి, గడ్డం వెంకటేష్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నందు, జనీల్, సురేందర్‌రెడ్డి, విజయ్, రహమాన్ పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు చేసి, కక్‌కట్ చేసి మిఠా యిలు పంచారు. అనంతరం జెడ్పిటిసి సభ్యులు పాత పద్మరమేష్, ఎంపిపి రమేష్, ఉమ్మడి మండల ప్రచార కార్యదర్శి గుడిసె జితేంధర్‌లు మాట్లాడుతూ జీవన్‌రెడ్డి మహోన్నత వ్యక్తి అని, జన హృదయనేత, పదవిలో ఉన్నా, లేకున్నా



జనం మధ్యలోనే ఉంటూ రైతులకు అండగా నిలుస్తూ ఉంటాడని, రైతు సమస్యలను జనం సమస్యలను పైస్థాయి అధికారులకు చేరవేస్తూ రైతులకు భరోసా కల్పించే ఏకైక నాయుకుడు జీవన్‌రెడ్డి అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బల్మూరి లక్ష్మణారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుపూరి సుభాష్, కొల్వాయి సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు, మండల కాంగ్రెస్ ఎంపిటిసిలు ఆడెపు మల్లేశ్వరి తిరుపతి, రంగు లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు జోగి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నారపాక కమలాకర్, బీర్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిర్నేని రాజేశం, నాయకులు రవీంధర్, మోసం సురేంధర్, రామచంద్రం, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎనగంటి సతీష్, తోట మల్లేషం, రాజేష్, నవీన్, మధుకర్, అర్షకోట బంటి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మినారాయణను పరామర్శించి టీబీజీకేఎస్ నాయకులు

*రామగిరి, జనవరి05, ప్రభాతవార్త*

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో సీనియర్ సెక్యూరిటీ



అధికారిగా పనిచేస్తున్న ఇనుగాల లక్ష్మినారాయణ ఏరియాలోని టీబీజీకేఎస్ నాయకులు పరామర్శించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సీనియర్ సెక్యూరిటీ అధికారిగా పనిచేస్తున్న ఇనుగాల లక్ష్మినారాయణ తల్లి, ఇనుగాల మల్లమ్మ గత వారంరోజుల క్రితం అనారోగ్యాల కారణాలతో మరణించగా వారిని వారి సొంత గ్రామంకు వెళ్ళి పరామర్శించి సానుభూతి వ్యక్తంచేవారు. ఈకార్యక్రమంలో ఏరియా మాజీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, సెంట్రల్ కమీటి నాయకులు పింగళి సంపత్‌రెడ్డి, మాజీ జెడ్పిటీసీ గంటవెంకటరమణ రెడ్డి, బొడ్డు వినయ్‌కుమార్, శ్రీకాంత్‌రావు, తదితరులున్నారు.

## మహిళ సంఘ సభ్యురాలి పేపర్ ప్లేట్ యూనిట్ సందర్శన

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో మహిళ సంఘ సభ్యురాలు చెర్ల విజయ నూతనంగా ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్ యూనిట్ గురువారం మండల సెర్ప్ ఎపియం, డియంజి. సిసిలు సందర్శించడం జరిగింది. మహిళ సంఘాల వారు తీసుకున్న ఋణాలతో ఇలాంటి యూనిట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇప్పటికే ఈ గ్రామంలో అగరబత్తుల యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా సభ్యులు ఇతర యూనిట్స్ ఏర్పాటు కోసం ప్రత్యేక వ్యక్తి గత రుణాల కోసం 2 లక్షల నుండి 10 లక్షల వరకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. అలాగే చెర్ల సుజాతకి చెందిన చీరల అమ్మకం యూనిట్‌ని సందర్శించడం జరిగింది. ఎపియం వోదెల గంగాధర్, డియంజి కె. దేవయ్య, సిసిలు పి. విద్యాసాగర్, బి. రవీంధర్, విఓఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయానికి పుస్తకాల వితవరణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



జిల్లా గ్రంథాలయానికి పుస్తకాల వితవరణ గెంట్యాల తులసి దాస్ కుమారుడు కీర్తిశేషుల జయంత్ సార్మకం సంద ర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలంలో పోటి పరిక్షలుకు చదువుకునే విద్యార్థులకు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గెంట్యాల తులసి దాసును అభినందించారని అన్నారు. పుస్తకాలు వెలకట్టలేనివని పుస్తకాన్ని మించిన మహత్తరమైన వస్తువు ఏది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కమాలకర్, వెంగళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతికి కారణమైన వ్యక్తికి జైలు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడిపి ఒకరికి మృతికి కారణమై ట్రాక్టర్ డ్రైవర్‌కి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం 2017 ఏప్రిల్ 08న బుగ్గారం మండలం యశ్వంతరావుపేటకు చెందిన తోట తిరుమల్ అనే వ్యక్తి తన తల్లి లలితను మోటర్ సైకిల్‌కపై ఎక్కించుకొని జగిత్యాలకు వస్తుండగా మార్గమధ్యలో జగిత్యాల మండలం కల్లెడ గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ఒర్సు అంజి (జగిత్యాల) అనే వ్యక్తి అజాగ్రత్తగా, అతివేగంగా ట్రాక్టర్ నడుపుకుంటూ వచ్చి మోటర్ సైకిల్‌కు ఢీకొట్టగా, తోట తిరుమల్, లలితకు తీవ్ర గాయాలు అయ్యాయి. తోట లలిత కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు జామున మృతి చెందింది. ఈ కేసులో ఎంపిపి రాజేష్, కోర్టు కానిస్టేబుల్ గుండ హరిప్రసాద్‌లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టగా, వాదోపవాదాలు విన్న జగిత్యాల మొదటి అదనపు జెఎఫ్‌సియం న్యాయస్థానం మెజిస్ట్రేట్ జితేంధర్ నేరస్థుడైన ట్రాక్టర్ డ్రైవర్ ఒర్సు అంజికి ఆరు నెలల జైలు శిక్ష 1500 రూపాయల జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చారని జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్ తెలిపారు.

## దేశ అర్థికాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - డాక్టర్ బల్మూరి వెంకట్

*హుజూరాబాద్, ప్రభాతవార్త :*



దేశం అర్థికాభివృద్ధిలోకి రావాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజూరాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట నర్సింగరావు అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు గంపగుత్తగా ప్రధాని మోడి అప్పజెప్పుతూ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాడని అన్నారు. దేశ అర్థిక వ్యవస్థ మొత్తం కొంతమంది బడా పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉందని, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల వారు అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బిజెపి పాలనలో కులాలు, మతాల పేరుతో దేశాన్ని విభజిస్తుంటే రాహుల్ నాయకత్వంలో దేశాన్ని ఏకం చేసే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలు ఈటెల రాజేందర్‌ను గెలిపిస్తే ప్రజల భాదలను పట్టించుకోకుండా రాష్ట్రమంతా పర్యటిస్తున్నాడని, ఇంట్లో గెలవలేనోడు రచ్చ గెలుస్తాడా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో 3 వేల మందికి ఇంకా దళిత బంధు రాలేదని, వారికి ఇప్పించే విధంగా ఎమ్మెల్యే రాజేందర్ కృషి చేయాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అమలు చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పరిశీలకులు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మోహన్, రామ్, చరణ్, మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్, సజ్జు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మిడిదొడ్డి శ్రీనివాస్, సాయిని రవి, రమేష్, ఆలేటి సుశీల, వేముల పుష్పలత, పానుగంటి కిరణ్‌రెడ్డి, ఎండి అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ధరఖాస్తులు ఆహ్వానం

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మీ సేవ కేంద్రంలో ధరఖాస్తు చేసుకుని, ఆన్‌లైన్ ధరఖాస్తును జగిత్యాల తహాశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని, జగిత్యాల అర్బన్ తహాశీల్దార్ అరీఫ్ అన్నారు. ధరఖాస్తుల సమర్పణకు ఈనెల 8వ తారీఖు వరకు గడువు ఉంటుందని గురువారం ఎమ్మార్వో అరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



బిసి సంక్షేమ, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మరణించగా వారి పార్థీవ దేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## ఓసిపి 5 ముందు 12వ డివిజన్ ప్రజలతో కలిసి ధర్నా చేపట్టిన కార్పొరేటర్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ఓసిపి 5లో మోతాదుకు మించి చేస్తున్న బ్లాస్టింగ్‌లను నిరసిస్తూ ప్రాజెక్ట్ వద్ద 12వ డివిజన్ ప్రజలతో కలిసి ఆ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ ధర్నా నిర్వహించారు. ప్రజలతో కలిసి రోడ్డుపైన పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతాదుకు మించి చేస్తున్న బ్లాస్టింగ్‌లతో ఇండ్లు దెబ్బ తింటున్నాయని, దుమ్ము, దూళిలతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, ఇండ్లు బీటలు వారుతున్నాయని, దీంతో ప్రజలు ఎప్పుడేమి జరుగుతోందనని బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని, లేకపోతే మరిన్ని ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తోడేటి శంకర్ గౌడ్, ముల్కల్ల గోవర్ధన శాస్త్రి, పశుల బాపు, పిడుగు కుమార్, సండవేన కుమార్, చీకట్ల లక్ష్మయ్య, అనవేన మహేందర్, విజయ్, భాస్కర్, రాదండి శ్రీనివాస్, వెంకటేష్, సింగదసరి లక్ష్మయ్య, సునీత, శిరీష, శాంతమ్మ, భాగ్యమ్మ, రాజేశ్వరీ, అరుణ, తిరుమల, అయేషా, కవిత, సునీత తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టభద్రుల శాసనమండలి సభ్యుడు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి జన్మదిన సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే జగిత్యాల జిల్లాలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలకు హాజరై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్య క్రమాల్లో ఎండి ఆసిఫ్,కాంగ్రెస్ నాయకులు పుదుకారం ఈశ్వర్‌రెడ్డి, ఎనుగందుల తిరుపతిగౌడ్, ఎండి



ముఖీం, హరీష్, కాంగ్రెస్ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుంట్ల సుజిత్‌రావు ఆధ్వర్యంలో...**

జగిత్యాల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పుట్టినరోజును పురస్క రించుని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా మత్స్యశాఖ కార్మిక డైరెక్టర్ గంగాధర్, ముస్లిం కమిటి పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దీన్, రాజశేఖర్‌రెడి , కూన రాకేష్, నల్ల జయకర్‌రెడ్డి, రాజేందర్, ఎండి అన్వర్, అద్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**జగ్గాసాగర్‌లో...**

జగిత్యాల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుని మండలంలోని జగ్గాసాగర్ గ్రామలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వార రైతులకు అందిస్తున్న సేవలు అమోఘం

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని సహకార సంఘం ద్వార రైతులకు అందిస్తున్న సేవలు అమోఘమని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. గురువారం పట్టణంలోని రాజగృహలో మంథని సింగిల్‌విండో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని సొసైటీ ద్వార రైతులకు అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని సంఘం ద్వార గ్రామగ్రామాన వరిధాన్యకొనుగోలు కేంద్రాలనుఏర్పాటు చేసిన రైతులకు దాన్యం విక్రయాలు సులభతరం చేశారన్నారు. అదేవిధంగా చిన్నసన్నకారు రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు ఎమ్మార్పిధరలకే అందించటం జరుగుతుందన్నారు. సింగిల్‌విండో ద్వార రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్, ఎక్కటి అనంతరెడ్డి, గొబ్బూరి వంశీ, ఆకుల కిరణ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో సంక్రాంతి సంబరాలు

రామడుగు ప్రభాతవార్త:




మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డా. వి. నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి గోదాదేవి రంగనాయకుడి కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దుడు బసవన్నల వేషధారణ, బోగిమంటలు, పిండివంటలు, నృత్య ప్రదర్శనలు, ముత్యాల ముగ్గులతో పాఠశాల ఆవరణలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు చొరవ చూపించి ఇబ్బందులను దూరం చేయాలని యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మున్సిపల్ కమీషనర్‌తో ఫోన్ ఇన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చంద్రశేఖర్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లాడు. నిత్యం రద్దీగా ఉండే జెండా చౌరస్తా వద్ద ప్రజా సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పదవ వార్డులో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తొలగించి డ్రైనేజీ నిర్మించాలని, ఎల్లమ్మ చెరువు వద్ద గల హనుమాన్ దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ చోటు చూపించాలని, పట్టణంలో మిషన్ భగీరథలో భాగంగా ఇష్టానుసారంగా మంచినీటి పైపులు వేయడం వల్ల, చెడిపోయిన వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసి, గుంతలను పూడ్చాలని చంద్రశేఖర్ వివరించారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

రామగిరి, జనవరి05, ప్రభాతవార్త



మండలంలోని బుధవారంపేట్ గ్రామంకు చెందిన కన్నూరి శేర్యన్ అనే లబ్దిదారుకు మంజూరైనా సీఎం సహాయనిధి చెక్కు (ఏఐసీసీ కార్యదర్శి)మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో గురువారం గ్రామ సర్పంచ్ దేవునూరి రజిత పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని బుధవారంపేట్ గ్రామంకు చెందిన కన్నూరి శేర్యన్ అనారోగ్య కారణాలతో ప్రైయివేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నారని సర్పంచ్ రజిత అన్నారు. ఈక్రమంలో ఆసుపత్రిలో జరిగిన ఆసుపత్రి ఖర్చుల ఆర్థిక సహాయార్థంను కొరుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు దరఖాస్తును చేసుకున్నారన్నారు. ఈక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధికి రెఫర్ చేశారని, ఈక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.15వేలవిలువ గల చెక్కు మంజూరైందన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో లబ్దిదారుకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్‌యాదవ్, నాయకులు కన్నూరి కావ్య, రాజేష్, అరెల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజమల్లు, శ్రీనివాస్‌నైక్, ఒడేలు, గట్టయ్య, తదితరులున్నారు.

## దుప్పట్లు పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



దరుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటి వ్యవస్థపకుడు కుదస్ అధ్వర్యంలో నిరుపేదలకు చలికాలం దుప్పట్లును జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య గురువారం అందజేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ వెల్ఫర్ సొసైటి అధ్వర్యంలో స్వచ్ఛంద కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,ఉపాధ్యక్షుడు సత్తార్,సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారయణ,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాంత్, మున్సిపల్ 13వార్డు కౌన్సిలర్ జాగిరి శైలు,సిరిసిల్ల బాధ్యులు కేసర్ బాబా,ఎండి రఫీ,సర్వర్ సలీం,హజ్మత్,అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ ఓడిఎఫ్ ప్లస్‌ప్లస్ అవార్డు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణం ఓడిఎఫ్ ప్లస్‌ప్లస్ అవార్డును గురువారం హైదరాబాద్‌లో మున్సిపల్ మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అందజేశారు.ఓడిఎఫ్ ప్లస్‌ప్లస్ పట్టణం డిసెంబర్ 2022 నిలుపుకున్నందుకు ప్రశంస పత్రం అందజేశారు.

## క్రీడా ప్రాంగణాలకు స్థలాల ఎంపిక

రామగిరి, జనవరి05, ప్రభాతవార్త



మండలంలోని రాజాపూర్, రత్నాపూర్ గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు మండల అధికారులు గురువారం ఆయా గ్రామాల్లో పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటులో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఈక్రమంలో మండల ప్రజాపరిషత్తు అధికారి ఇనుముల రమేష్, తాహసీల్దార్ చల్లా రామ్మోహన్, ఎంపిఓ కాటం భాస్కర్లు కలిసి రాజాపూర్ గ్రామంలో ఊరు చివరలో ( సింగరేణి స్థలంలో తాత్కాలికంగా) ఏర్పాటు చేయడంకు, అదే విధంగా రత్నాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల్లో ఏర్పాటు చేయడంకు స్థలాలను ఎంపిక చేశారు.

**మనఊరు-మనబడి పనుల పరిశీలన**

అలాగే మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో రాజాపూర్ సర్పంచ్ పాశం ఒడేలు యాదవ్, ఆర్ఐ పొట్ల రాజబాబు, రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందంగౌడ్, ఆయా గ్రామాల కార్యదర్శులు కుకట్ల వనిత, పెండ్లి రమ్యలున్నారు.

## నవాబుపేట స్మశాన వాటిక ప్రారంభించేది ఎప్పుడు ?

### ఎంపిడీఓకు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో దాదాపు 12లక్షల



రూపాయల ప్రభుత్వ వ్యయంతో స్మశాన వాటిక దారి లోపంతో నిర్మాణం పూర్తి చేసి నెలలు గడుస్తున్నప్పటికి ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదంటూ మండల బీజేపీ పార్టీ నాయకులు గురువారం రోజున మండల ఎంపిడీఓ ఎం నర్సయ్య గారికి వినతి పత్రం అందజేశారు. వీరు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దారి లేని స్థలంలో వాటికను నిర్మించి, బిల్లులు సైతం తీసుకొని లక్షలంగా వదిలేశారని, ఇదేమిటని ఎన్నో సార్లు గ్రామసభలో ప్రశ్నించినప్పటికి ఫలితం లేదని బీజేపీ నాయకులు అంటున్నారు. స్మశాన వాటికను నిర్మించి ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకుండా వదిలి పెట్టిన వైనాన్ని చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు కొంచెం అయినా ఆలోచించి సమస్యకు తగు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఇందులో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బోయిని వంశీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాణా ప్రతాప్‌సింగ్, కొక్కిస రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి పార్టీనే

**- మంథనిలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలి**

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**



మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్నామ్నాయంగా కేవలం బిజెపి పార్టీనే ప్రజలు గుర్తిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణాలో అధికారం సాధించే దిశగా బిజెపి పార్టీ దూసుకపోతుందని దీనిలో భాగంగానే మంథని నియోజకవర్గంలో బిజెపి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు కృషిచేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. గురువారం మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన మంథని నియోజక వర్గంలోని మండలాల అద్యక్షులు, ప్రధాన కార్య దర్శులు, ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇంఛార్జీ రావుల రాంనాథ్, ప్రబరి అనిల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో బిజెపి పార్టీ రోజురోజుకు బలపడుతుందని బిజెపి మండల భాద్యుతలు గ్రామస్తాయి నుండి బూతు కమిటీలను పూర్తి చేసుకోవాలన్నారు. ఈనెల 7వ తేదీన బూత్‌కమిటీ సభ్యులతో మంథని పట్టణం లోని ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాతో వర్చువల్ మీటింగ్ జరుగు తుందన్నారు. మంథని నియోజకవర్గం నుండి 4సార్లు ఎమ్మె ల్యేగా గెలిచిన శ్రీదర్‌బాబు మంథనికి చుట్టపు చూపుగా వస్తుంటాడని మంథని ప్రాంతం నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గు, నీళ్లు, ఇసుక, నిదులను తరలిస్తున్నను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు. మంథని ప్రాంతంలో పార్టీని మరింత పటిష్టం చేయ టానికి సంస్థా గతంగా ప్రణా ళికలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అనేక కార్యక్ర మాలు చేపట్టు తుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనకు ప్రజలు స్వస్తిపలికే రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అద ్యక్షుడు వేల్పుల రాజు, సీనియర్‌నాయకుడు కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, మహావాది రామన్న, విజయ్ కుమార్, జంగపల్లి అజేయ్, మల్కమోహాన్‌రావు, సిరిపురం లక్ష్మినారాయణ, బొమ్మన భాస్కర్‌రెడ్డి, కోయల్‌కార్ నిరంజన్, మండల ఇంఛార్జీలు భోగోజు శ్రీనివాస్, మట్ట శంకర్, ఎడ్ల సదాశివ్, బిరుదు గట్టయ్య, ఉడుముల విజయారెడ్డి, బండ వసంతరెడ్డి, మచ్చగిరి రాము, ఆకుల శ్రీధర్, పాగె రంజిత్, రామగిరి నాగరాజు, చిలువేరి సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## డిజిటల్ కీ లను అందించిన ఎంపిడిఒ

చొప్పదండి ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు 14 వ 15వ ఫైనాన్స్ నిధులకు సంబందించిన డిజిటల్ కీ లను అందించగా అధికారులు ఆ డిజిటల్ కీ లను తమ వద్దనే పెట్టుకుని సర్పంచ్‌లకు ఉపసర్పంచ్‌లకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అధికారుల పనితిరుపై భూపాలపట్నం ఉపసర్పంచ్ భైరగోని కిట్టుగౌడ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎస్సై ఉపేంద్రచారి స్పందించి ఎంపిడిఒతో మాట్లాడి వారందరికి డిజిటల్ కీలను ఇవ్వాలని కోరారు. వెంటనే మండలంలోని అందరు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఎంపిడిఒ డిజిటల్ కీ లను అందజేశారు.

## ఈనెల 7న ప్రధానమంత్రి ఉపాధి కల్పనపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని జిఆర్ఆర్ గార్డెన్స్‌లో ఈ నెల 7న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ అంబటిరజిత తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రంఆద్వర్యంలో ఈ శనివారం ఉదయం 11 గంటలకు ఈసమావేశాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవగాహన సమావేశంలో తయారీరంగం, సేవారంగం, పరిశ్రమల స్థాపన గురించి, రాయితీల గురించి అవగాహన కల్పించబడుతుందని అన్నారు. నూతన పరిశ్రమల స్థాపనకు ఆసక్తి కలిగిన ఔత్సహిక పారిశ్రామికవేత్తలు పాల్గొని ఉపాదిని పొందవచ్చని అన్నారు. మండలంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

**మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి**

మానకొండూర్, ప్రభాతవార్త :



కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ మాన కొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ విద్యార్థులకు సూచించారు. గురు వారం మానకొండూర్ కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన బోధనా అభ్యాసన సామాగ్రి మేళా కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా పరికరాలను పరిశీలించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎమ్మెల్యే రసమయి తిలకించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు, విద్యకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు చేపట్టి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల నాయకులు పిట్టల మధు, శ్యామ్‌సన్, ఎంఈఓ మధుసూదనాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణయాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో శ్రీ కృష్ణయాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా వీరబోయిని దేవేందర్‌యాదవ్,ఉపాధ్యాక్షుడుగా వీర బోయిని రవియాదవ్,ప్రధాన కార్యదర్శిగా దానవేని ఎల్లయ్య, కోశాధి కారిగా సంబు ఎల్లయ్య కురుమ, కార్యవర్గ సభ్యులుగా చీమలశంకర్ యాదవ్, శ్యామల శ్రీనివాస్‌యాదవ్,గంగుల వెంకటేశ్‌యాదవ్, వెంకట్‌యాదవ్, దేవయ్యయాదవ్, కుల పెద్దలు రాములుయాదవ్,సుంబు ఎల్లయ్యకురుమలు ఉన్నారు.

## న్యూ యువక్రాంతి యూత్ క్లబ్ అధ్యక్షునిగా కొలపురి రవి

చొప్పదండి ప్రభాతవార్త:




మండల పరిధిలోని గుమ్లాపూర్ న్యూ యువక్రాంతి యూత్ క్లబ్ అధ్యక్షునిగా కొలపురి రవి ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షునిగా కొలపురి బాబు, ప్రధాన కార్యదర్శిగా కొలపురి శ్రీకాంత్, సహాయ క్యాషియర్‌గా కొలపురి విజయ్ ప్రచార కార్యదర్శిగా పెద్దెల్లి ప్రశాంత్, సహాయ ప్రచార కార్యదర్శిగా కొలపురి రంజిత్, గెమ్స్ సెక్రటరీగా గజ్జెల రాములు, ఆర్గనైజర్ సెక్రటరీగా చిర్ర మల్లేష్, సహాయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొలపురి కార్తిక్, సభ్యులుగా కొలపురి అజయ్, కొలపురి హరీష్‌బాబు, గజ్జెల లక్ష్మణ్, చిర్ర తిరుపతి, కొలపురి శ్రీనివాస్, కొలపురి హన్మంతులు ఎన్నిక ్యయ్యారు.




## రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలనీలో జడ్పీచైర్మన్ పరామార్శలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలనీలో గురువారం పలువురు కుటుంబాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామార్శించారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన సిద్ది రాజయ్య, ఊదరి మౌనిక కుటుంబాలను ఆయన పరామార్శించారు. ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, ఎంపిటిసి మిరియాల ప్రసాదరావు, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చవ్వ నేత్రాలు సజీవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామమునకు చెందిన పెద్ది లచ్చవ్వ (75) కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకోగా వారి కుమారుడు పెద్ది అంజయ్య నేత్రదానం చేస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండికి సమాచారం అందించారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వారు వారి కుమారుడు పెద్ది అంజయ్య అనుమతితో పెద్ది లచ్చవ్వ నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ ఐ హస్పిటల్ టెక్నిషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించి హైద్రాబాదులోని ఎల్‌వి ప్రసాద్ హస్పిటల్‌కు తరలించారు. ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ వీరి నేత్రాలు ఇద్దరి అందులకు చూపును ఇస్తాయని వారు బౌతికంగా మరణించిన వారి నేత్రాలు సంజీవంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్బంగా పుట్టెడు దు:ఖంలోను ఉదారత చాటిన మృతురాలి కుటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పెద్ది లచ్చవ్వకు శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి జితేందర్ పాల్గోన్నారు.

## కేశనపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో రాగి జావా పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని కేశనపల్లి ప్రభుత్వ పాఠశాలలో రాగా జావా పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ముఖ్య అతిథిగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్ హాజరై ప్రారంభించారు. శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్, తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ బడులలో పిల్లలకు ఐరన్, కాల్షియం పెరగాలనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్ ట్రస్ట్ వారిని అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ తాత రాజు, పాఠశాల హెచ్ఎం స్వప్న, ఉపాధ్యాయులు సరిత, క్రిష్ణమూర్తి, ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు, వార్డు సభ్యులు చుంచు రమేష్, జంగటి రాయగట్టు, వైకుంఠం, సింగనవేన కుమార్ తదితరులున్నారు.

# కేసీఆర్ కృషితో పేదలకు అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సౌకర్యాలు
- ప్రతి నియోజకవర్గంలో 100పడకల ఆసుపత్రుల నిర్మాణం
- గర్భిణిలు, తల్లిదండ్రులు సహజ ప్రసవాలకు మొగ్గుచూపాలి
- వైద్య ఆరోగ్యశాఖలో 950మంది డాక్టర్ల నియామకం
- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కృషితో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని ప్రభుత్వాసుపత్రిలో అధునాతన వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలో రూ.7.5కోట్లతో నూతనంగా నిర్మించనున్న 30పడకల సామాజిక ఆరోగ్య ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించబోతున్నామని మెట్‌పల్లిలో తెలంగాణ రాకముందు ఏటా 200ప్రసవాలు ఆసుపత్రిలో జరిగాయని ఇప్పుడు 2000ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునాత వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని సిఎం కెసిఆర్ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కృషి చేస్తున్నారాన్నారు. అలాగే మెట్‌పల్లికి బస్తి దవాఖానా మంజూరు చేస్తామన్నారు. ప్రతిపాదనలు పంపిస్తే ఎఎన్ఎం సబ్‌సెంటర్ భవనం లేని చోట ఎఎన్ఎం సబ్‌సెంటర్ భవనాల నిర్మాణాలకు రూ.20లక్షల చొప్పున మంజూరు చేస్తామన్నారు. అలాగే మెట్‌పల్లి ఆసుపత్రికి డెంటల్ చైర్ మంజూరు చేస్తామని ఆసుపత్రిలో 73శాతం సి సెక్షన్‌లు చేస్తున్నారాని ఇలా కాకుండా 73శాతం సాధారణ ప్రసవాలే జరిగేలా చూడాలన్నారు. గర్భిణిలు, తల్లిదండ్రులు సహజ ప్రసవాలకే మొగ్గు చూపాలని ముహుర్తాలు చూసుకుని సి సెక్షన్‌లకు వెళ్ళొద్దని డాక్టర్లను ఇందుకు ఒత్తిడి చేయవద్దన్నారు. నార్మల్ ప్రసవాలతో మహిళలకు అన్ని విధాల శ్రేయస్కారమని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో 70శాతం సహజ ప్రసవాలేనని ఇక్కడ కూడా అలాగే జరగాలన్నారు. కాగా ప్రసవం తర్వాత మొదటి గంటలో ఇచ్చే ముర్రు పాలు బిడ్డల భవిష్యత్‌కు అన్ని విధాల మేలు జరుగుతుందని కాని సి సెక్షన్‌ల వల్ల మొదటి గంటలో ముర్రు పాలు ఇవ్వలేకపోతున్నారాని తెలిపారు. ప్రతి లక్ష జనాభాకు 18 ఎంబిబిఎస్ సీట్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, ప్రతి లక్ష జనాభాకు 7పిజి సీట్లతో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్‌లు అందజేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఒక లక్ష నలభై రెండు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇచ్చామని కొత్తగా 81వేల నోటిఫికేషన్‌లు ఇస్తున్నామన్నారు. తెలంగాణాలో రిక్రూట్‌మెంట్‌ల



జాతర జరుగుతుందని వైద్య ఆరోగ్యశాఖలో 950మంది వైద్యులను నియమించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగుకు ప్రభుత్వం సమృద్ధిగా జలాలు అందిస్తున్నామని సాగు, త్రాగు జలాలకు గోస లేదన్నారు. సాగు, త్రాగు నీరుతో ప్రజలకు, రైతులకు సమృద్ధిగా జలాలు అందిస్తున్నామన్నారు. వరద కాలువను రిజర్వాయర్‌గా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు 68లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే ప్రస్తుతం 2కోట్ల 48లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతున్నాయన్నారు. 65లక్షల మంది రైతులకు 65వేల కోట్ల రూపాయలు ఇచ్చి రైతు బంధువుగా మారిన వ్యక్తి కెసిఆర్ అని తెలిపారు. రైతు బంధు, భీమా, ఉచిత కరెంట్ సకాలంలో ఎరువుల అందజేత సహా అనేక రైతు, సాగు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం వల్లే తెలంగాణ అన్నపూర్ణగా మారిందని రైతుల గురించి మాట్లాడే హక్కు ఒక్క సిఎం కెసిఆర్, తెలంగాణ ప్రభుత్వానికే ఉందని తెలిపారు. 200 పెన్షన్‌ను 2000కు పెంచింది తెలంగాణ ప్రభుత్వమేనని కళ్యాణలక్ష్మి లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు వడ్డీ లేని ఋణాలు అందజేయనున్నామని తెలిపారు. అలాగే స్వంత జాగాలో ఇళ్ళను మంజూరు చేసే కార్యక్రమాన్ని త్వరలోనే సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారాని తెలిపారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడమే ఒక వరమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణ వచ్చాక వైద్య ఆరోగ్య శాఖ ముఖ చిత్రంగా మారిందని పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తెచ్చిందని ఫలితంగా ఆర్థికభారం పేదలపై తగ్గిందన్నారు. స్వల్పకాలంలోనే ఇంత వేగంగా అభివృద్ధి సాధించిన రాష్ట్రం దేశంలో ఎక్కడ లేదన్నారు. ఒప్పించి మెప్పించి నియోజకవర్గంను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక చొరవ అభినందనీయమన్నారు. తెలంగాణలో డయాలసిస్ సెంటర్‌లను పెంచిన ఘనత సిఎం కెసిఆర్, మ ంత్రి హరీష్‌రావులకే దక్కుతుందన్నారు. అనంతరం జడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ వైద్యం, విద్యను పేద ప్రజల చెంతకు చేర్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు తర్వాత పరిస్థితులను ప్రజలు బేరీజు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అలాగే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అన్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో సర్కార్ దవాఖానకే వెళ్తామనే పరిస్థితికి తీసుకవచ్చిందన్నారు. లీడర్ అంటే నమూనాగా మంత్రి హరీష్‌రావు నిలుస్తారాని తెలంగాణ ఉద్యమంలోనే కాదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి న్యాయం చేశారాని తెలిపారు. అలాగే జగ్గాసాగర్‌కు ఒక పిహెచ్‌సిని మంజూరు చేయాలని మెట్‌పల్లి, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రులకు 125కెవి జనరేటర్ ఇప్పించాలన్నారు. కోరుట్ల మాదిరిగా మెట్‌పల్లి ఆసుపత్రిలో డెంటల్ చైర్ ఏర్పాటు చేయాలని మంత్రి హరీష్‌రావును కోరారు. అడగకుండా వరాలు ఇచ్చే దేవుడు సిఎం కెసిఆర్ అని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారాని ప్రజల తరుపున సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రవి, మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, తెలంగాణ వైద్య విధాన కమీషనర్ విజయ్, టిఎస్ఎంఐడిసి ఛీఫ్ ఇంజనీర్ రాజేంధర్, వైద్య ఆధికారులు, సిబ్బంది, మున్సిపల్ కమీషనర్, సిబ్బంది, ఆయా గ్రామాల వైద్యాధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ప్రభుత్వం అండ

- వికలాంగులకు ప్రత్యేక పథకాలు - ఏ రాష్ట్రంలో లేని విధంగా వికలాంగులకు పెన్షన్
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ శుభమస్తు కన్వెన్షన్‌లో జగిత్యాల జిల్లా దివ్యాంగుల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత, దివ్యాంగులు ఎంపి, ఎమ్మెల్యేలను సన్మానించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎంపి వెంకటేష్‌నేత. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు 3 వేల పెన్షన్ ఇస్తున్నామని, జగిత్యాల పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లలో 200 ఇండ్లు దివ్యాంగులకు కేటాయించడం జరిగిందన్నారు. దివ్యాంగులను సకలాంగులు పెండ్లి చేసుకుంటే కళ్యాణలక్ష్మితో పాటు అదనంగా లక్ష అందజేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ కవిత సహకారం, మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో దివ్యాంగులకు త్రీవీలర్ స్కూటీలు, మోటారైజ్డ్ ట్రై సైకిల్, ఇతర పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్ అని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆసరానీ తోడుగా చేసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఎంపి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల



ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారన్నారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు, యువతకు తెలంగాణ రాష్ట్రంలో అందే అన్ని సంక్షేమ పథకాలు దేశంలో అమలు చేయడానికే బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చొరవ ప్రత్యేకమైనదని, ఎమ్మెల్యేగా ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. తెలంగాణ ప్రజల, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైనే ఉంది. అధికారం కోసం, ఆస్తులు కాపాడుకోవడం కోసం వచ్చే నాయకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ బంధు సత్యం, నాయకులు లంక దాసరి శ్రీనివాస్, అష్ఫర్‌ఖాన్, ప్రవీణ్, సర్పంచ్ గంగాధర్ పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, అల్లి శంకర్, ఆలయ ఇన్స్‌పెక్టర్ సంకెపల్లి పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.


# వెల్గటూర్‌లో మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా మెట్టుపల్లి, కోరుట్ల, ధర్మపురిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపి వెంకటేష్ నేత హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారంలో నిర్మించనున్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రికి, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి వెళ్తున్న మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, ఎంపి వెంకటేష్ నేతలకు వెల్గటూర్ మండల కేంద్రంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి, జెడ్పిటిసి బి.సుధారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రం గౌడ్, జూపాక కుమార్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు బతుకమ్మ, కోలాటాలతో, దారిపొడువునా ఘన స్వాగతం పలుకుతూ పువ్వుల వర్షం కురిపించారు. కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్, ఎంపి వెంకటేష్ నేత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నేతులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి ఇంట్లో అయ్యప్ప పడి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్, కుమారస్వామి, మండల యువజన విభాగం అధ్యక్షులు పుదరి రమేష్, గోళ్ల తిరుపతి, బైరం రెడ్డి, బందెల ఉదయ్, గుమ్ముల వెంకటేష్, వెంకటస్వామి, జితేంధర్, గెల్లు శ్రీనివాస్, పొలాజి శ్రీనివాస్, గాజుల విజయ్, శ్రావణ్‌రెడ్డి, లక్ష్మణ్, దావుల శశి, హరీష్, శ్రీనివాస్, అప్సర్, బిడారి భూమయ్య, దుర్గయ్య, కొత్త హరీష్, శ్రీనివాస్, రాకేష్, తిరుమల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాను అగ్రగామిగా నిలపాలి

**- ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జి.రవి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యారంగంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు.అనంతరం ఎస్టీయు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలో 100% ఉత్తీర్ణత సాధించాలని,గుణాత్మక ఫలితాలకై ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు.ప్రత్యేక తరగతుల నిర్వహణపై ప్రత్యేక చొరవ తీసుకుని విజయవంతం చేయాలన్నారు.మన ఊరు మన బడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నదని వివరించారు.అనంతరం ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్ను నియమించాలని,ఈ సారి కూడా పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం నిమిత్తం తగు సహకారం అందించాలని,అలాగే ఖాళీగా ఉన్న సబ్జెక్టు స్థానాలలో వెంటనే కనీసం విద్యా వాలంటీర్ నైనా నియమించాలని ఎస్టీయు నాయకులు కలెక్టర్‌ను కోరారు.అనంతరం కలెక్టర్‌ను పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించి ఎస్టియు డైరీని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భైరం హరికిరణ్,మచ్చ శంకర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,జిల్లా నాయకులు గంప కిరణ్,రాపర్తి రాజేష్,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాలేపు శివ రామకృష్ణ, విద్యామని కృష్ణ, ఎగ్యారపు వెంకటేష్, నల్ల రాజ్‌కిరణ్, దశరథ్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, జయాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నారు మడిలో యాజమాన్య పద్ధతులు

**- కాండం తొలిచే పురుగు పట్ల జాగ్రత్త**

**- వరి పంట సాగులో సస్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు**

**- మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** నారుమడిలో కాండం తొలిచే పరుగు పట్ల యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఈ పురుగుపట్ల అశ్రద్ధ చేస్తే పంటకు తీవ్ర నష్టం వాటిల్లి రైతు నష్టపోతాడని, కొన్ని సూచనలు, జాగ్రత్తలు తీసుకుంటే ఈ పురుగు నుంచి పంటను కాపాడుకోవచ్చని కోనరావుపేట మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ చెబుతున్నారు. నారుమడికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారి మాటల్లోనే.. కాండం తొలిచే పురుగును మొగిపురుగు, తెల్ల కంకి,ఊసపోటు,ఊసతిరుగటం అని కూడా పిలుస్తారు. నారుమడిలో ఆశించే మొక్కలు.. పిలక దశలోనే ఆశిస్తే మొవ్వలు ఎండి చనిపోతాయి. అంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటకు వాస్తయి.ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువగా ఉంటే ఈ పురుగు ఆశించడానికి అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుంది. ముదురు గోదుమ, ఎండుగడ్డి, పసుపు రంగులో ఉన్న ఆడ పురుగుల మందు జత రెక్కల పై నల్లటి మచ్చ కలిగి ఉంటాయి. గోదుమ రంగు వెంట్రుకలతో కప్పబడిన గుడ్ల సముదాయం,చిన్న గోదుమ రంగు ముద్ద వలె ఆకు కొనల పై లేద కాండం మీద కనబడుతుంది. తెలుపు గోదుమ రంగులో ఉండే పిల్ల పురుగుల (లార్వ)ఎదిగిన తర్వాత నారింజ పసుపు రంగు తల కలిగి ఉంటుంది. చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గుడ్డ సముదాయం, లేదా 10 శాతం చచ్చిన మొవ్వలు లేదా లింగాకర్షక బుట్టలలో వారానికి బుట్టకి 25-30 మగ రెక్కల పురుగులు గమనించినప్పుడు మాత్రమే సస్యరక్షణ చేపట్టాలి.నారుపీకే 7 రోజుల ముందు 2 గుంటల నారు మడికి 800 గ్రాముల కార్బోఫ్యురాన్ 3 జి గుళికలను చల్లి ఆ మడిలోనే ఇంకెటట్లు చేయాలి. ముదురు నారు నాటేటప్పుడు నారు కొనలను త్రుంచి నాటాలి. ట్రైకోగ్రామ గ్రుడ్లు పరాన్న జీవులను నాటిన 25 రోజుల నుంచి ఎకరాకు 4 కార్డుల చొప్పున 5 నుండి 10 రోజుల వ్యవధిలో వదలాలి. పిలకలు లేద దుబ్బు చేసే దశలో కార్బోఫ్యురాన్ 3 జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున లేదా ఎసీపేట్ 75 ఎస్ పి. 1.5 లేదా కార్తావ్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్ పి. 2 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచ్చికారి చేయాలి. అంకురం నుంచి చిరు పొట్ట దశలో తప్పని సరిగా కార్తాప్ హైడ్రో క్లోరైడ్ 4 జి గుళికలు ఎకరాలకు 8 కిలోలు లేదా క్లోరాంత్ర నిలిప్రోల్ 0.4 జి గుళికలు 4 కిలోలు లేదా కార్తాప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్ పి. 2 గ్రాము లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 18.5 ఎస్ పి. 0.3 మి.లీ. లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలనీ వెంకట్రావమ్మ సూచించారు.

# దళిత బంధును సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

**- అసిస్టెంట్ కలెక్టర్**



**వీణవంక, ప్రభాత వార్త:** దళిత బంధు లబ్ధిదారులు దళిత బంధును సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని శిక్షణ అసెస్టెంట్ కలెక్టర్ టోఫో అన్నారు. గురువారం వీణవంక మండలంలోని చల్లూరు లో మొదటి విడత ద్వారా లబ్ధిదారులకు మంజూరైనా దళిత బంధు యూనిట్ ఐరన్ బెడ్స్, ఫర్నిచర్, పెయింట్స్ షాప్, ఆటో మొబైల్ దుకాణాలను ఆయన పరిశీలించి సద్వినియోగం చేసుకోవాలని సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపిడివో కె. శ్రీనివాస్, సర్పంచ్ జ్యోతి రమేష్, ఎంపిటిసి సవిత మల్లయ్యతో పాటు పంచాయతీ కార్యదర్శి, దళిత బంధు లబ్ధిదారులు ఉన్నారు.

# కండక్టర్ లక్ష్మానారాయణను సన్మానించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామానికి చెందిన వీరగోని లక్ష్మీనారాయణ కరీంనరగ్-2 డిపోల ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ హైదరబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతులమీదుగా ఆవార్డును అందుకున్నాడు. లక్ష్మీనారాయణగౌడ్ ఆర్టీసీలో కండక్టర్ విధులు నిర్వరిస్తూ ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించడంతో పాటు ప్రయాణికులకు ఏమైనా బస్సులో కష్టలు ఎదురైనప్పుడు నేనున్నానంటూ అండగా నిలబడేవారు.గత నవంబర్ 4వ తేదీనా డ్యూటీలో భాగంగా పెగడపల్లి నుండి కరీంనగర్ వస్తుండగా మార్గమధ్య ఈ ఏళ్ల బాబు తీవ్రమైన జ్వరంతో తన తల్లితో బస్సులో ప్రయాణిస్తుండగా రామడుగు- షా నగర్ గ్రామాల మధ్యన బాబుకు ఫిట్స్ వచ్చి బస్సులోనే పడిపోవడంతో తల్లి రోధిస్తున్న తీరును చూసి మానవతాధృక్పథంతో మనిషజ ప్రాణాలు ముఖ్యమని గుర్తించి కండక్టర్ లక్ష్మీనారాయణగౌడ్.డ్రైవర్ కిషన్‌లు నేరుగా బస్సును షానగర్‌లోని ఓ ప్రైవేట్ వైద్యుని వద్ద తీసుకవెళ్లి ప్రాథమిక చికిత్స అందజేశారు. బాబు స్పృహలోకి రాగానే బస్సులోకి ఎక్కించుకుని కరీంనగర్‌కు తరలించారు. విధినిర్వహణలో భాగంగా సకాలంలో వైద్యం అందించి బాలుడి ప్రాణాలను కాపాడిన సందర్భిన్ని పురస్కరించుకుని ఎక్స్‌ట్రా మైలేజ్ ఏ-గ్రేడ్ అవార్డును లక్ష్మీనారాయణగౌడ్‌కు ఎండీ సజ్జనార్ అందజేశారు. ఆర్టీసీ కండక్టర్‌గా లక్ష్మీనారాయణ ఎండీ చేతులమీదుగా అవార్డును అందుకోవడం పట్ల కరీంనరగ్-2 డిపో మేనేజర్ వి.మల్లయ్య,అభినందించగా ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామ ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయపార్టీల నాయకులు, గ్రామస్థులు,యవకులు మండలానికి,గ్రామానికి గుర్తింపు తీసుకవచ్చారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సంస్కృత భాషాభివృద్ధికి బాష్యం సేవలు మరువలేనివి



**కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త:** సంస్కృత బాషాభివృద్ధికి పద్మశ్రీ బాష్యం విజయసారథి సేవలు మరువలేనివని ప్రముఖ రచతలు, కవులు, సాహితి వేత్తలు కొనియాడారు. గురువారం స్థానిక జ్యోతినగర్‌లోని ఎక్స్ ఫ్లోరికా కేంబ్రిడ్జి పాటశాలలో బాష్యం విజయసారథి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... విజయ సారథిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులను ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి గౌతమి అధ్యక్షుడు గండ్ర లక్ష్మణరావు, పారమిత విద్యా సంస్థల అధినేత ప్రసాద్‌రావు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, ట్రస్మా కరీంనగర్ అధ్యక్షులు శ్రీనివాసరావు, కరస్పాండెంట్స్ రమణరావు, అనంతా చార్యులు, పారమిత డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చేగుర్తి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించిన

# ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బీసీ సంక్షేమ,ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మరణించగా వారి పార్థీవ దేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## వార్త కథనానికి స్పందన

# గ్రామాన్ని సందర్శించిన పోస్టల్ అధికారులు

**- తెరుచుకున్న బండపల్లి పోస్ట్ ఆఫీస్**





**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండపల్లి గ్రామ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ 15 రోజులుగా తెరుచుకోక పోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకోగా ఈ నెల 5వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్‌లో 15 రోజులుగా తెరుచుకోని పోస్ట్ ఆఫీస్.. ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు.. అనే వార్త ప్రచురణ కాగా స్పందించిన రాజన్న సిరిసిల్ల జిల్లా పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ దయానంద్, పర్యవేక్షకులు(ఎంవో) భూమిరెడ్డి గురువారం బండపల్లి గ్రామాన్ని సందర్శించి తాళం వేసి ఉన్న పోస్ట్ ఆఫీస్ తాళం తొలగించి ఇక్కడ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేసిన సాయి కిరణ్ అనుమతి లేకుండా వెళ్లడంతో ఉద్యోగం నుండి తొలగించారు. బండపల్లి పోస్ట్ ఆఫీస్‌కు దివ్యభారతి అనే బీపీఎంను నియమించారు. 15 రోజుల నుండి పేరుకుపోయిన ఉత్తరాలను అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ మాట్లాడుతూ ఇక మీదట గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ పనిచేసిన బిపిఎం అనుమతి లేకుండా వెళ్లడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. పోస్ట్ ఆఫీస్‌లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది రాచర్ల సత్యనారాయణ, సాగర్ పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్ పార్కు కార్మికులకు యారన్ సబ్సీడీ అందించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
బతుకమ్మ చీరలకు సంబంధించి టెక్స్‌టైల్ పార్కులో పవర్లూమ్ కార్మికులకు రావలసిన 2020-2021 సంవత్సరాల 10 శాతం యారన్ సబ్సీడీ కొరకు కార్మికుల ఉత్పత్తి వివరాలను యజమానుల నుండి వెంటనే తెప్పించుకొని 15 రోజుల వరకు సబ్సీడీ డబ్బులను కార్మికులకు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ పార్కు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో టెక్స్‌టైల్ పార్కు గేటు ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ఏడికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు 2019 సంవత్సరంలో కూలీ పెంచాలని సమ్మె చేసిన సందర్భంగా కూలీ పెంచడం సాధ్యం కాదని కూలీ సర్దుబాటు పేరుతో 10 శాతం యారన్ సబ్సీడీని అందిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. కానీ సబ్సీడీ అందించడంలో అధికారులు చాలా కాలయాపన చేస్తున్నారని ప్రస్తుతం 2022 సంవత్సరం బతుకమ్మ చీరల ఉత్పత్తి పూర్తయినా కూడా కార్మికులకు మాత్రం 2019 వరకే సబ్సీడీ అందించడం జరిగిందని, 2020-2021 సంవత్సరాలకు సంబంధించిన సబ్సీడీ పెండింగ్‌లో ఉందన్నారు. 2019 సంవత్సరం సబ్సీడీ డబ్బులు కార్మికులకు సంబంధించి మూడు నెలలు అవుతుందని అయినా ఇప్పటికీ 2020-2021 సంవత్సరాల కార్మికుల ఉత్పత్తి వివరాలను యజమానుల నుండి ఇంతవరకు తీసుకోలేదన్నారు. టెక్స్‌టైల్ పార్కులో కొన్ని పరిశ్రమలు మూతపడి పవర్ లూమ్స్ తరలిపోవడం జరిగిందని మూతపడిన పరిశ్రమలలో పనిచేసిన కార్మికుల ఉత్పత్తి వివరాలు ఆ యజమానులు అందించకుంటే ఆ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు సబ్సీడీ నష్టపోయే అవకాశం ఉంటుంది కావున ఇప్పటికైనా అధికారులు వెంటనే యజమానుల నుండి పూర్తి స్థాయిలో కార్మికుల ఉత్పత్తి వివరాలు తెప్పించుకొని 15 రోజుల వరకు 2020-2021 సంవత్సరాల సబ్సీడీ డబ్బులను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల సదానందం, రాచర్ల వేణు, దూడం సంపత్, కందికట్ల శ్రీనివాస్, వరప్రసాద్, నాగరాజు, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోలకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ఇంచార్జి గంగాడి మోహన్‌రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాల నాయకులతో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్‌కు సంబంధించి సిరిసిల్ల పట్టణంలో శనివారం రోజున మీటింగ్ ఉన్నందున అట్టి కార్యక్రమానికి మండలంలోని బూత్ అధ్యక్షులతో పాటు బూత్ సభ్యులను కార్యక్రమానికి హాజరయ్యే విధంగా ప్రతిఒక్కరూ కృషిచేయాలని, రానున్నది ఎలక్షన్ల కాలం కావున భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త పార్టీ కోసం సమయం కేటాయించాలని కార్యకర్తలకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి, కిసాన్ మో ర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి సుధాకర్‌రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్, బిజెవైయం అధ్యక్షులు కుడుకల జనార్ధన్, దళిత మోర్చా అధ్యక్షుడు తిరుపతి, ఓబిసి మోర్చా అధ్యక్షులు మల్లేశం, బిజెపి పార్టీ నాయకులు చిగురు వెంకన్న, రమేష్, శేఖర్, కిట్టు, కళ్యాణ్, అజయ్, మహేష్, బాబు, పాల్గొన్నారు.

# సెస్ డైరెక్టర్‌ను సన్మానించిన పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నూతనంగా సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైన సందుపట్ల అంజిరెడ్డిని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి పాలకవర్గం సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రైతులకు ఎంత సంబంధం ఉంటుందో సెస్ సంస్థకు రైతులకు అంతే సంబంధం ఉంటుందని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని అన్ని రకాల వ్యవస్థలు బాగుంటాయని అన్నారు. సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నిమ్మల రవి, డైరెక్టర్లు మట్ట వెంకటరమణారెడ్డి, నిమ్మల రవి, బద్దిపడిగె బాలరాజిరెడ్డి, పెంజర్ల బాలెల్లం, కొండం వేణుగోపాల్‌రెడ్డి, కరెడ్ల కొండాల్‌రెడ్డి, యారపు భూమయ్య, పీఏసీఎస్ సీఈవో బాలయ్య, అకౌంటెంట్ ముద్దం భార్గవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలెడ్జ్ ప్రీమియర్ లీగ్‌లో ప్రథమ బహుమతి పొందిన అభిలాష్




**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
హైదరాబాదులో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు నిర్వహించిన నాలెడ్జ ప్రీమియర్ లీగ్ సీజన్ 2లో దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల నుండి పలువురు పోటీపడగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన గుండం అభిలాష్ ప్రథమ బహుమతిని గెలుపొందగా ఈ బహుమతిని ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ చేతుల మీదుగా గుండం అభిలాష్ అందుకున్నాడు. కాగా అభిలాష్ ముస్తాబాద్ మండల జడ్పీటీసీ గుండం నర్సయ్య తనయుడు కావడంతో ముస్తాబాద్ మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన వికృతి రాజు(39) అనే యువకుడు గురువారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజు పనిపాట లేకుండా మద్యానికి బానిసై ఈ అగాయిత్యానికి ఒడిగట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో కూడా రాజు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడని స్థానికులు తెలిపారు. చందుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సరిత కుమారులు కార్తీక్, ప్రణయ్‌లు ఉన్నారు.

# ట్రస్మా మండల అధ్యక్షునిగా ఎరవెల్లి రాజనర్సు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల పాఠశాల ట్రస్మా ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల ట్రస్మా అధ్యక్షులుగా ఎరవెల్లి రాజనర్సు(సిద్దార్థ విద్యానికేతన్, సారంపల్లి), ఉపాధ్యక్షులుగా ఆకుల రమేష్(శాతవాహన స్కూల్, తంగళపల్లి), కార్యదర్శిగా ఎదులకంటి మహేందర్‌రెడ్డి(విజ్ఞాన్ స్కూల్ జిల్లెళ్ల), కోశాధికారిగా తుపాకుల సత్యనారాయణ(ప్రగతి స్కూల్ జిల్లెళ్ల)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో పిఆర్‌టియు 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎంపీపీ బైరగోని లావణ్య, తహసీల్దార్ అబ్దుల్ మాజీద్, ఎంపీడీవో రవీందర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. పిఆర్‌టియు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. 317 జీవో ద్వారా 13 జిల్లాల బ్లాక్ ఓపెన్ చేసి బదిలీలు చేపట్టాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రదీప్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రవి, ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, మారం హన్మాండ్లు, ఆడెపు గోవర్ధన్, లక్ష్మీనారాయణ, కోడకంటి తిరుపతి, రవి, కైరి లింగయ్య, ఏరువ రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తంగళపల్లిలలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

**- నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొరడా**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిల ఆధ్వర్యంలో గురువారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా నెంబరు ప్లేట్ లేని వాహనాలను గుర్తించి తనిఖీ నిర్వహించి స్టేషన్‌కు తరలించారు. వాహనదారుల వాహన ధృవీకరణ పత్రాలు పరిశీలించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను రోడ్డుపై తిప్పితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వేములవాడలో 100 కోట్ల కుంభకోణాన్ని బయటపెడుతాం

**- ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు**



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడలో శుక్రవారం 100 కోట్ల కుంభకోణాన్ని బయటపెడుతున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు 100 కోట్ల కుంభకోణాన్ని బయటపెడతానని వ్యాఖ్యలు చేసి జర్మనీ వెళ్లాడని, కుంభకోణంపై వ్యాఖ్యలు చేసి నెలలు గడుస్తున్నా బయట పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులుగా ప్రజా సమస్యలపై అంకితభావంతో అన్ని ఆధారాలతో నేడు ప్రజల సమక్షంలో 100 కోట్ల కుంభకోణాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బయటపెడుతున్నామని అన్నారు. వేములవాడలో అధికార పార్టీ నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకుల్లో ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు ఉత్కంఠ రేపుతున్నాయి.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో నీర్ల రమాదేవి



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని మోహినికుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను ఎంపీడీవో నీర్ల రమాదేవి పరిశీలించి వంటశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమలో పీఆర్ఏఈ ఇనైతుల్లా మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనకు బుద్ధి చెప్పాలి

**-- జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ**

జమ్మికుంట, ప్రభాత వార్త:



టిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనకు బుద్ధి చెప్పాలని కరీంనగర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ అన్నారు. బిజెపి జమ్మికుంట పట్టణ మహిళా మోర్చా సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా బిజెపి జమ్మికుంట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గర్రెపల్లి నిరూప రాణి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిజెపి దేశం కోసం ధర్మం కోసం ప్రజల కోసం పనిచేసే పార్టీ అని, అధికారం కోసం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనకి బుద్ధి చెప్పాలని అన్నారు. అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలని ఇక్కడ అమలు చేయకుండా ప్రజలకి సంక్షేమ ఫలాలు ఇక్కడ అమలు చేయకుండా ప్రజలకి సంక్షేమ ఫలాలు అందకుండా చేస్తున్నారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కేవలం కమీషన్ల కోసం పనిచేస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని 2023లో అధికారా న్నించు కునే దిశలో ముందు కెళ్తున్నామని, ఎక్కువ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి. రజియా, ఇటికాల స్వరూప, కేశ స్వరూప, గంగా భవాని, కీర్తి, అనూష, పూజ, మాధవి, స్వప్న, సృజన, శ్రీ లక్ష్మి, లలిత, మమత, సరిత,స్వాతి, కృష్ణవేణి, జ్యోతి, శారద, మౌనిక, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మల్లయ్య పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మృతి చెందగా మృతుడు గంగుల మల్లయ్య పార్థీవ దేహానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, జమ్మికుంట మున్సిపల్ వార్డు కౌన్సిలర్, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో కేంద్ర బలగాలతో కవాతు

మల్యాల, ప్రభాత వార్త:




కేంద్ర బలగాలైన ఆర్పిఎఫ్ విభాగంలోని భాగమైన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో మల్యాల మండల కేంద్రంలో గురువారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల సిఐ రామమూర్తి మాట్లాడుతూ.... మత కల్లోలాలు, శాంతి భద్రతల అల్లర్లు సృష్టించే వారిపై ప్రజలకు మనో ధైర్యం, భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలు, మత విద్వేషాలతో పాటు అల్లర్లు, ప్రకృతి విపత్తు సంఘటనలో సిఆర్పిఎఫ్ సిబ్బంది సేవలను గుర్తించి వివరించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రకాష్, సిఐ రమణమూర్తి, ఎస్ఐ చిరంజీవి, మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్‌తో పాటుగా సిడిపిఓ నర్సింగ్, తహాశీల్దార్ సుజాత, ఎంపిడివో శైలజా పాల్గొన్నారు.

## లక్కమరికాపు గ్రామ అధ్యక్షుడిగా రాములు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి గ్రామంలో గురువారము లక్కమారి కాపు రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొనుకటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో లక్కమారి కుల సంఘం ఎన్నికలు జరుపుకున్నారు. అధ్యక్షునిగా ముస్కు రాములును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కుల బాంధవులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉపాధ్యాక్షులు ముస్కు అంజయ్య జనరల్ సెక్రోటరీ ముస్కు సంజీవులు,క్యాషియర్ ముస్కు తిరుపతి,జాయింట్ సెక్రెటరీ అనుముల సంజీవులు,ప్రచార కార్యదర్శి ముస్కు మల్లారెడ్డి,బాడీ మెంబర్స్ మంద రాజిరెడ్డి,మేడిద వెంకటేష్,ఆవుల రాజేశం,ఆవుల మల్లారెడ్డి,ఎరుకల కృష్ణ,అనుముల రాజిరెడ్డి,ముఖ్యసలహాదారు గోనె సంజీవులు,ముస్కు సతీష్,ఆవుల రామన్న,కుల సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కరీంనగర్ జిల్లా పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట, ప్రభాత వార్త:



గురువారం నూతన సంవత్సర పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన చైర్మన్, తెలంగాణ ఆరె కుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ, ప్రధాన కార్యదర్శి బలేరావ్ మనోహార్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జెండా రాజేష్ కలిసి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు గల కరీంనగర్ జిల్లా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు, హుజురాబాద్ డివిజన్ ఇంచార్జీ ఇంగిలే ప్రభాకర్, ఎర్రబాటి సుమన్, గారంపల్లి సుమన్, గారంపల్లి శ్రీనివాస్, తిప్పారపు శివ, అరెకుల బాంధవులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన యోగా శాల నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేయాలి

**- అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ**

ముత్తారం, ప్రభాతవార్త.



అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో నేషనల్ ఆయుష్ మిషన్ పథకంలో గత సంవత్సరం మంజూరై నిర్మాణ పనులు ప్రారంభమై మధ్యలోనే నిలిచిపోయిన యోగా శాల నిర్మాణంను తిరిగి ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఈ యోగా శాల నిర్మాణం పనులు వ ం ద . ్ య ల ో న ే నిలిచిపోయాయని, ప్రస్తుత పంచాయతీ రాజ్ శాఖ ఎఇ రవికి దీనిపై తెలియజేస్తే తాను కొత్తగా వచ్చానని, ఏమైనా ఉంటే పాత ఎఈతో మాట్లాడుకోవాలని నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల ప్రజా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో కూడా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోగా అప్పుడు వెంటనే అధికారులు వచ్చి తనిఖీ చేసి తూతూ మంత్రంగా చర్యలు చేపట్టారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని ఆమె అన్నారు. కాంట్రాక్టర్ కూడా ఈ విషయంలో దాటవేసే సమాధానాలు ఇస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నిలిచిపోయిన యోగా శాల నిర్మాణం పనులను తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## క్రీడలతో శారీరక, మానసిక వికాసం

**-- మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఆటలు ఆడడం వల్ల శారీరక, మానసిక వికాసం కలుగుతుందని, విద్య అంటే అకడమిక్ పరీక్షలు మాత్రమే కాదని, సమాజంలో అన్ని విషయాల పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. గురువారం సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిరంతర ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని సూచించారు. పాఠశాల దేశ జీవితానికి పునాది వంటిదని కావున ఈ దశను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్ తదితర క్రీడల్లో పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. అంతేకాకుండా అర్చరీ బాణాన్ని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమోద, నంది శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య, అర్చరీ కోచ్ శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లీం ఆడబిడ్డ పెళ్ళికి బియ్యం అందజేసిన ప్రభాకర్ ప్రభాకర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో నివసిస్తున్న నిరుపేద ముస్లీం ఎక్బాల్ - సఫియా దంపతుల కుమార్తె వివాహం ఈనెల 7న ఉన్నందున వారి కుమార్తె వివాహానికి సహయం కోరాగా మానవత్వంతో స్పందించి 50 కిలోల బియ్యాన్ని గురువారం బిఆర్ఎస్ నాయకులు, జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) అందజేశారు. కులాలకు, మతాలకు అతీతంగా మానవత్వంతో ఉండాలని సూచించారు. అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి సోదర భావంతో ఉండాలని, స్వార్ధ రాజకీయాల కోసం మత ఘర్షణలు సృష్టించవద్దని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన మేకల చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో తన



అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ 50 కిలోల బియ్యాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహంకాళి తిరుపతి,జూలపల్లి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జెట్టి సతీష్,కేసీఆర్ సేవాదళం మండల ఉపాధ్యాక్షుడు సతీస్‌యాదవ్,కలువల అంజయ్య,గొల్ల కనకయ్య,వేల్పుల గట్టయ్య, బుల్లంతయ్య,గుమ్మడి స్వామి,హరీస్,కిష్టయ్య,కిరణ్‌లు పాల్గొన్నారు.

# బీజేపీ బూత్ లెవల్ వర్చువల్ మీటింగ్‌ను విజయవంతం చేయండి

**- ఖానాపూర్ నియోజక వర్గ పాలక్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి**



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ఈనెల 7న ఖానాపూర్ మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు, జేపీ నడ్డాతో బూత్ లెవల్ వర్చువల్ మీటింగ్‌ను నిర్వహించడం జరుగుతుందని ఖానాపూర్ నియోజక వర్గ పాలక్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. మండలంలోని రాధాకృష్ణ మందిరంలో బీజేపీ బూత్ లెవల్ కమిటీ, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దొరల పాలనను అంతమొందించి, బీజేపీ పార్టీని అధికారంలో తేవడానికి ఏ విధంగా కృషి చేయాలో జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ ద్వారా దిశ నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మీటింగ్‌కు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర సభ్యురాలు, పెంబి జడ్పీటీసీ జానుబాయి, ఇంద్రవెల్లి వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, ఖానాపూర్ నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ వడాల రాజశేఖర్, ప్రభారి చిన్న రాజులు, మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, ఉపాధ్యక్షుడు రాథోడ్ భీంరావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అడప్ చంపత్, స్వచ్ఛ భారతన జిల్లా కన్వీనర్ షేకావత్ దీపక్‌సింగ్, నాయకులు ముండే రాజేశ్వర్, మస్క రాజవర్దన్ తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

## డాక్టర్ క్రాంతికుమార్‌ని సన్మానించిన బంజారా యువసేన నాయకులు



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ క్రాంతికుమార్ సేవలు చిరస్మరణీయమని బంజార యువసేన నాయకులు సంజీవ్ నాయక్ అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలోని విధులు నిర్వహిస్తున్న డాక్టర్ క్రాంతికుమార్‌ని బంజార యువసేన నాయకులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా బంజార యువసేన జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స కోసం వస్తున్నా, రోగులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న డాక్టర్ కాంత్‌కుమార్‌ని బంజారా యువసేన తరపున అభినందించారు. ఈకార్యక్రమంలో బంజారా యువసేన సభ్యులు చౌహాన్ దయాకర్, సావిత్రి సుస్మిత, నరేష్, విఘ్నేష్, భీంరావు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్ల పంపిణీను సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: చదువుతో పాటు యువత క్రీడారంగంలోనూ రాణించాలని ఉద్దేశంతో ఏపీసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేటర్ వినోద్‌నాయక్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వాలీబాల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు జవహర్ బాల్ మంచ్ జిల్లా ఉపాధ్యక్షుడు సోన్ కాంబ్లే బాపురాజ్ పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. వాలీబాల్ కావాల్సిన గ్రామ పంచాయతీలకు చెందిన యువతీ, యువకులు ఈనెంబర్‌కు 9866276015 సంప్రదించాలన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



నేరడిగొండ, ప్రభాతవార్త: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ ఎండి సద్దాం అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రభుత్వం నూతనంగా డాక్టర్లను నియమించారు. డాక్టర్ ఎండి సద్దాం, డాక్టర్ వెంకటేష్‌లు గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆశవర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హెల్త్ అసిస్టెంట్ హరికుమార్‌గౌడ్ మాట్లాడారు. ఇన్ని రోజులు ఒకే డాక్టర్ ఉండడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గతంలో ఉన్న భయం ఇక అవసరం లేదన్నారు. ఈసందర్భంగా డాక్టర్ సిద్దాం మాట్లాడుతూ నేరడిగొండలో స్థానికంగా ఎన్ని టీబీ కేసులు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రాం నరేష్, నిర్మల, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ఉన్నారు.

## దేవాపూర్ క్రికెట్ క్లబ్‌కు రూ.20వేల విరాళం




ఆదిలాబాద్, ప్రభాతవార్త: మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల క్రికెట్ క్లబ్‌కు క్రీడా సామాగ్రి కోసం సాయి వైకుంఠ ట్రస్టు చైర్మన్,ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ రవికిరణ్ యాదవ్ సాయి వైకుంఠ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ క్లబ్ సభ్యులకు రూ.20వేలను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని గురువారం దేవాపూర్ గ్రామంలో సాయి వైకుంఠ ట్రస్టు డైరెక్టర్ మేకల రవికాంత్ యాదవ్ ట్రస్టు సభ్యులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. దేవాపూర్ క్రికెట్ క్లబ్ సభ్యులు డాక్టర్ రవికిరణ్ యాదవ్ క్రికెట్ సామాగ్రి కోసం సహకారం అందించాలని కోరగా అడిగిన వెంటనే తనవంతుగా రూ.20వేలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్లా, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్, డీసీసీ కాప్టెన్ వాజిద్, నహీం, సాయి వైకుంఠ ట్రస్టు సభ్యులు గోల్లెని మోహన్, బర్ల వెంకటి, సంతోష్, శ్రీరాములు, జక్కుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం



నేరడిగొండ, ప్రభాతవార్త: మండలంలోని ప్రాజెక్టు మేనేజర్ నరసింహా స్వామి బ్యాంక్ లింకేజీ భవిత మండల సమాఖ్య ఆధ్వర్యంలో గల స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు సెర్ప్ ద్వారా ఇచ్చిన జీవనోపాధుల సముదాయాలను వాటి ద్వారా వచ్చే ఆదాయాలు, వాటి పుస్తక నిర్వహణ సభ్యులు సక్రమంగా వినియోగించుకున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు డైరెక్టర్ ఆర్కా చరణ్‌దాస్, బిట్ల గంగన్న, డీపీఎం మండల, ఏపీఎం కోట సుదర్శన్, సీసీ విద్యాసాగర్, వీఓఏ గంగాధర్, గంగామణి, జిల్లా అధ్యక్షురాలు వనజ పాల్గొన్నారు.

## నేటి సమాజానికి విలేకరులే మార్గదర్శకులు



ఆదిలాబాద్, ప్రభాతవార్త: నేటి సమాజానికి విలేకరులే మార్గదర్శకులు సేవకులుగా ఉన్నారని టీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు మహేందర్ యాదవ్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీఎస్ఎస్ పాఠశాలలో గురువారం పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడ్డ విలేకరుల కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘాలు స్థానిక సర్పంచ్ మాట్లాడారు. అనంతరం పాఠశాలలో టీఎల్ఎం మేళా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై మేలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెం కరుణాకరరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్ యాదవ్, నవీన్‌యాదవన, నోడల్ ఆఫీసర్ రాజశంకర్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ కృష్ణకుమారి, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, ప్రకాష్ గంగయ్య, శ్రీనివాస్, వెంకటరమణ, సుమలత, సుజాత, రాజేందర్, మురళీధర్, మచ్చందర్ , రాకేష్, సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జడ్పీటీసీ



నేరడిగొండ, ప్రభాతవార్త: మండలంలోని చిన్న బుగ్గారం గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ను మండల జడ్పీటీసీ అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ఎంపీపీ రాథోడ్ సజన్, తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం పొందుతామని, వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు రావడం వల్ల స్నేహభావం పెంపొందు తాయన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, సవర్గం సర్పంచ్ మహేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వేణుగోపాలచారిని కలిసిన రైతుబంధు అధ్యక్షులు జీవన్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నుకోబడ్డ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చైర్మన్ వేణుగోపాలచారి ప్రమాణ స్వీకారం సందర్భంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు మండల రైతుబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు మండల రైతుబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి, నాగరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల న్యాయమైన డిమండ్లను వెంటనే పరిష్కరించాలి

**- కరోనా సమయంలో వారు చేసిన సేవలు మరువలేనివి**

**- దీనిపై రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలి**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారు చేసే సేవ నిజమైన ప్రజాసేవయని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో జర్నలిస్టులు చేసిన ప్రజాసేవ మరువలేనిదని కొనియాడారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్య నందించాలని, డబుల్‌బెడ్‌రూమ్స్‌తో పాటు ప్రత్యేక పింఛన్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల పంపిణీలో ఇబ్బందులు పెడుతున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కో కన్వీనర్లు కత్రోజు అశోక్‌చారి, కొట్టూరి కిషన్, గౌరవ సలహాదారు ఖమ్మం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వారంలోగా పూర్తిచేయాలి

*నిర్మల్, ప్రభాతవార్త :*



డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ గురువారం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ నాగ నాయి పేట్‌లోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి బ్లాక్‌ల వారీగా అన్ని హంగులతో పేయింటింగ్, కలర్స్, విండోస్, ప్రహారీ, తదితర పనులను వారంరోజుల్లోగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అంతకుముందు కొత్త కలెక్టరేట్ భవన నిర్మాణం పనులు, రహదారి పనులను పరిశీలించారు.

## పాఠశాలలను పరిశీలించిన పీఎంశ్రీ పరిశీలక బృంధం

*ముధోల్, ప్రభాతవార్త :*



పీఎం శ్రీ పథకం కింద ఎంపికలో భాగంగా ముధోల్ మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలలను గురువారం రోజు మండల లెవల్ కమిటి సభ్యులు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్యా, డిజిటల్ పద్దతిలో విద్యాబోధన, ప్రయోగశాలలు, ఇతరత్ర సౌకర్యాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం శ్రీ పథకం ప్రారంభించిందని వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా పథకం కింద దరఖాస్తు చేసుకున్న పాఠశాలలో ఆన్‌లైన్ డాటా, రిజిస్ట్రేషన్ విధానంను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపియ్యనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కమిటి సభ్యులు పరిశీలించిన అనంతరం మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేయనున్నారు. ఎంఈవో మైసాజి, ఎఫ్ఎల్ఎన్ ముధోల్ నోడల్ అధికారి, నర్సింగ్‌రావు, క్లస్టర్ నోడల్ అధికారి ఎం.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫి ఉద్దీన్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## జిల్లా అడిషినల్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌లకు ప్రశంసాపత్రాల అందజేత

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

స్వచ్ఛ సర్వేక్షణ్-2022 కార్యక్రమాలలో భాగంగా నిర్మల్, భైంసా మున్సిపాలిటి బహిరంగ మల విసర్జన నిర్మూలన ఓడిఎఫ్ పథకం కింద లక్ష్యం సాధించినందుకు గాను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్‌లు గురువారం రోజు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ ఉన్నారు.

## జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంఘ భవనానికి భూమిపూజ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్‌లో గల శ్యామ్‌ఘడ్ వద్ద గురువారం రోజు చాత్తాద శ్రీవైష్ణవ సంఘ భవనానికి సంఘం సభ్యులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా, డివిజన్ గౌరవాధ్యక్షులు దాస్యం లింబగిరి స్వామి, తిరుక్కోవెట నారాయణస్వామిలు మాట్లాడుతూ సంఘ భవన నిర్మాణానికి దాతలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే కార్యవర్గ సభ్యులు తమ తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ అధ్యక్షులు వకుళాభరణం మధుసూదన్, దాస్యం కృష్ణ స్వామి, డివిజన్ గౌరవ సలహాదారు తిరునగరి లక్ష్మణస్వామి, డివిజన్ ప్రధానకార్యదర్శి అనంతశయన మనోహర స్వామి, డివిజన్ కోశాధికారి తిరుక్కోవెల సుదర్శన్‌స్వామి, వకుళాభరణం కృష్ణమూర్తి, తిరుకోవెల వెంకటరమణ, ధర్మపురి శ్రీనివాస్, వకుళాభరణం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడుతున్న విలేఖరిపై చర్యలు తీసుకోవాలి ఆందోళన

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి గ్రామంలో దళిత




భూములను కబ్జాచేస్తున్న విలేఖరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బాధితులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రధాన పేపరుకు విలేఖరిగా పనిచేస్తున్న సిద్దు అలియాస్ లస్మయ్య 2018 సంవత్సరంలో కోర్టు నుంచి గజెట్ ద్వారా 145/1/1 సర్వే నంబర్‌లో నకిలీ పట్టా పాస్‌బుక్‌లు సృష్టించి 1.38 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. ఇదే విషయాన్ని మండలంలో అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ అక్రమాలపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని, కానీ డిపిఆర్‌వో ఎలాంటి విచారణ చేపట్టకుండా అక్రిడేషన్ కార్డు మంజూరు చేయడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే జిల్లా అధికారులు సదరు విలేఖరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నిర్మల్ వార్త



## దళితులను కించపర్చిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు సర్కాలే శివాజీ**

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో కించపరుస్తూ పోస్టు పెట్టిన ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామానికి చెందిన కేంద్రె అకాష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సర్కాలే శివాజీ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. యావత్ దళిత జాతిని ఉద్దేశించి కించ పర్చిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ అధ్యక్షుడు పరత్వాగ్ దత్త, మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, నాయకులు జితేందర్, రజనీకాంత్, బాపురావు, నాగోరావ్, భారత్, ప్రేమ్, బాబు, రాందాస్, రోహిదాస్ విక్రమ్ పాల్గొన్నారు.

## జిల్లా అడిషినల్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌లకు ప్రశంసాపత్రాల అందజేత

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

స్వచ్ఛ సర్వేక్షణ్-2022 కార్యక్రమాలలో భాగంగా నిర్మల్, భైంసా మున్సిపాలిటి బహిరంగ మల విసర్జన నిర్మూలన ఓడిఎఫ్ పథకం కింద లక్ష్యం సాధించినందుకు గాను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్‌లు గురువారం రోజు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ ఉన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రీడా పోటీలను గురువారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ట్రస్మా ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువు, క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ అద్భుతమైన ప్రగతి సాధించాలన్నారు. క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జడ్పి చైర్మెన్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, కౌన్సిలర్ సలీం, ట్రస్మా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరికలు

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుతవనం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు పార్టీలోకి చేరుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు విస్తృత స్థాయి కార్యకర్తల సమ్మేలనంలో బీజేపి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా వర్చువల్‌గా కుమ్రం భీం ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ప్రేమల గార్డెన్స్‌లో, సిర్పూర్ నియోజకవర్గంలోని



కాగజ్‌నగర్ పటేల్ గార్డెన్స్‌లో అసెంబ్లీలలో బూత్ స్థాయి కార్యకర్తలతో నిర్వహించే సమావేశంలో బూత్ కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆసిఫాబాద్‌కు చెందిన ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకుడు మాటూరి జయరాజ్ ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున బీజేపి పార్టీలో చేరి పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా ప్రధానక ఆర్యదర్శి సేర్ల మురళీధర్, జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్, బీజేపి మండల అధ్యక్షుడు ఈదులవాడ గణేష్, వసునూరి తిరుపతి, జిల్లా నాయకులు మల్రాజ్ రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ కార్తిక్, శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**



ప్రజలు సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా జిల్లాకు కేటాయించిన సూపర్ లగ్జరీ బస్సును జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా బస్సుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అబుతాలిబ్,మాజీ ఎంపిటిసి బాలేష్‌గౌడ్, మాజీ హజ్ కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల ఖాన్, ఆర్టీసీ డిపో మేనేజర్, ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవి రాష్ట్ర మహాసభను
# జయప్రదం చేయండి

**వాంకిడి,ప్రభాతవార్త :**



ఈనెల 11న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల కేజీబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టియు) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కేజిబివి నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టియు) జిల్లా ఇంచార్జి,పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి తిరుపతి కోరారు. మహాసభలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం వాంకిడి మండలంలోని కేజీబీవి పాఠశాలలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ నాన్ టిచింగ్ వర్కర్స్ శ్రమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్వ శ్రీనివాస్, తెలంగాణ ప్రగతి శీల కేజీబీవి నాన్ టిచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టియు) మండల నాయకురాలు కవిత, శారద, వెంకటమ్మ, విజయకళ, సువర్ణ, నిర్మల,పార్వతి, యశోద, పాల్గొన్నారు.

# వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి
## జగిత్యాల అసెంబ్లీ పాలక్ పాల్వాయి హరీష్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జనవరి 7వ తేదినా రాష్ట్రంలోని శక్తి కేంద్రాల బాధ్యులు,బూత్ కమిటీ అధ్యక్ష,కార్యవర్గంతో జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాతో జరగబోయే వర్చువల్ సమావేశానికి సంబంధించి స్థానిక భాగ్యరాజ్ పంక్షన్‌హాల్‌లో జగిత్యాల పట్టణ,రూరల్ మండల,అర్బన్ మండలాల శక్తి కేంద్రాల ఇంచార్జీలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల అసెంబ్లీ పాలక్ పాల్వాయి హరీష్ మాట్లాడుతూ జనవరి 7వ తేదినా స్థానిక బిఎల్ఎన్ గార్డెన్లో జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాతో జరగబోయే జగిత్యాల అసెంబ్లీ వర్చువల్ సమావేశానికి జిల్లా, మండల అధికారులు,శక్తి కేంద్రాలు,ఇంచార్జీలు,బూత్ అధ్యక్ష, కార్యవర్గం పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.బిజెపిని అధికారములోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని,దీనికోసం బూతు స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు,జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్,నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల పట్టణ, రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,నలువాల తిరుపతి,రామ్‌రెడ్డి,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్, పట్టణ,రూరల్,అర్బన్ మండల శక్తి కేంద్రాల ఇంచార్జీలు పాల్గొన్నారు.

## డార్ఫ్ దంపతుల వర్ధంతి
# విజయవంతం చేయండి

**జైనూర్,ప్రభాతవార్త :**



ఈనెల 11న మార్లవాయిలో నిర్వహించనున్న ప్రొఫెసర్ హైమాన్‌డార్ఫ్ దంపతుల వర్ధంతిని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో న ఆయకులు, అధికారులతో కలిసి వర్ధంతికి సంబంధించిన కరపత్రాలు విడదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల జీవితాల్లో వెలుగు నింపిన ప్రొఫెసర్ మైమాన్‌డార్ఫ్ దంపతుల వర్ధంతికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు తహసీల్దార్ సీమరుద్దీన్, ఐసీడీఎస్ సీడిపివో ఇందిరమ్మ, వైద్యుడు నాగేంద్ర, ప్రభుత్వ జేనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఏపీఎం సుజాతకు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాఉలకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభుదయ, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, మడావి భీంరావు, శ్యాంరావు,మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆత్రం శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా
# ఎలగొండ రాధాకిషన్ నియామకం

**జగిత్యాల,ప్రభాతవార్త :**



హైదరాబాద్‌లో బిసి ముఖ్య నాయకుల సమావేశం ఎంపి. ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఇట్టి సమావేశంలో జగిత్యాల పట్టణానికి చెందిన మున్నూరు కాపు కులస్తుడు డిగ్రీ కాలేజి లెక్చరర్‌గా వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందుకు గాను ఎలగొండ రాధాకిషన్‌ను బిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా నియమించారు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు ఎలగొండ రాధాకిషన్‌ను రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ వీరిని నియమించడం జరిగింది.వీరి నియామకం తేది2023 జనవరి 05 నుండి అమలులోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ తెలియజేశారు.

# ఎస్‌టీయూ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి ఎస్‌టియు డైరీ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్,మచ్చ కిరణ్.

# ఢిల్లీకి కనక రాజు బృందం

**జైనూర్,ప్రభాతవార్త :**



పద్మశ్రీ కనకరాజు బృందం గురువారం ఢిల్లీకి బయల్దేరింది. రాష్ట్రస్థాయి, జోనల్ స్థాయి, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన పద్మశ్రీ కనక రాజు బృందం 26 జనవరి రోజున గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎర్రకోటలో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. దీంతో బృందం సభ్యులు డిల్లీకోసం బయల్దేరి వెళ్లారు. ఢిల్లీ వెళ్తున్న బృందం సభ్యులకు మార్లవాయి వాసులు ఘనంగా సన్మానం చేసి పంపారు. ఈ సందర్భంగా పద్మశ్రీ కనక రాజు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శనలు ఇచ్చేందుకు తమ బృందం ఢిల్లీ వెళ్తుందని, 20 రోజుల పాటు అక్కడ రిహర్సల్ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ కనక ప్రతిభ, నాయకులు వెంకటేశ్వర్‌రావు, కనక సుదర్శన్, బృందం సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్
# క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**



ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తలండి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి కోట్నాక భీమ్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల తిరుపతి, జిల్లా నాయకులు ఎర్మ రాజేశ్వర్, సిర్పూర్ (యు) మండల అధ్యక్షుడు వెడ్మ చిన్ను, సిర్పూర్ (యు) మండల నాయకులు కుర్సింగ సీతారాం, ఉద్యోగ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు మడావి శ్రీను, జిల్లా నాయకులు కోట్నాక వెంకట్‌రావు, మడావి మనోహర్, కౌటాల మండల కార్యదర్శి పెందోర్ అశోక్, చింతలమానేపల్లి మండల కార్యదర్శి కోర్త విఘ్నేష్, ఉపాధ్యాయులు పరమేశ్వర్, మడావి సంజయ్‌కుమార్, కనక హరీష్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్రం నిధులు మంజూరు

**-స్థానిక ఎంపిని పిలవకుండా ఆసుపత్రి నిర్మాణానికి శంఖుస్థాపన**
**-ప్రొటోకాల్ పాటించని ఎమ్మెల్యే, కలెక్టర్**
**-ప్రధాని, ఎంపిల చిత్రపటానికి బిజెపి శ్రేణుల పాలాభిషేకం**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ కమీషన్ నుంచి రూ.7కోట్ల 50లక్షల నిధులు కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్రమోడికి, ఎంపి అర్వింద్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలోని బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో ప్రధాని, ఎంపిల చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సికి బిజెపి సీనియర్ నాయకుడు సురభి నవీన్ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుండి 30పడకల ఆసుపత్రి కోసం రూ.7కోట్ల 50లక్షల నిధులు మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రి నూతన భవన నిర్మాణానికి మంజూరు చేసినప్పటికి మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన శంఖుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు గాని, కలెక్టర్ గాని కనీస ప్రొటోకాల్ పాటించకుండా స్థానిక ఎంపి అర్వింద్ ధర్మపురిని పిలవ కుండా ఇష్టానుసారంగా శంఖు స్థాపన చేయడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా ఉందని, సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిలా వ్యవహారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, బొడ్ల నరేష్, దాసరి రాజశేఖర్, రమేష్, రాజరెడ్డి,నర్సింహారెడ్డి, ఆనంద్, ఆకుల రంజిత్, జుంగుల అనిల్, ముద్రకోల రాజ్‌కుమార్, కిషోర్, పుల్లూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీగోడ నిర్మాణానికి నిధుల కేటాయింపుకై మంత్రికి వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహారీ గోడ నిర్మాణం చేయుటకు రూ.20లక్షల నిధులు మంజూరి చేయాలని కోరుతూ మంత్రి హరీష్‌రావుకు గ్రామ సర్పంచ్ సుగుణ ఆధ్వర్యంలో గ్రామస్థులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఆరోగ్య కే ంద్రం ద్వారా నిత్యం జగ్గాసాగర్ గ్రామంకు, పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సదుపాయాలు అందిస్తుందని ఇట్టి ఆరోగ్య కేంద్రానికి ప్రహారీ గోడ లేక పశువులు లోపలికి వచ్చి అపరిశుభ్రం గురి చేస్తున్నాయని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్‌గౌడ్, పిడుగు శ్రీనివాస్, బి.గంగాధర్, గొర్రె పుష్ప, బద్దం రాజరెడ్డి, సార మోహన్‌రెడ్డి, బొల్లె గంగారాం, బొల్లె వెంకట్, పాల్గొన్నారు.

## హట్టిలోని కలప దుంగలు స్వాధీనం

కెరమెరి,ప్రభాతవార్త :



మండలంలోని హట్టి గ్రామంలో నిల్వ ఉంచిన 7 కలప దుంగలను గురువారం స్వాధీనపర్చినట్లు కెరమెరి రేంజ్ అధికారి సయ్యద్ మజారోద్దీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 3న అక్రమంగా వాహనంలో తరలిస్తున్న 3 టేకు దుంగలు, హట్టిలో నిల్వ ఉంచిన 7 దుంగలు సైతం కరీం అనే వ్యక్తికి సంబంధించినవేనని విచారణలో తేలిందన్నారు. బాబేఝరి అటవీ ప్రాంతం నుండి టేకు దుంగలు తరలించి హట్టిలో నిల్వ చేస్తుండగా అప్పటికే పక్కా సమాచారం మేరకు అటవీ సిబ్బంది అటు వైపు వెళ్తుండగా గమనించిన సదరు వ్యక్తి మూడు దుంగలతో తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుంగా సిబ్బంది పట్టుకున్నారని తెలిపారు. ఆనంతరం బుధవారం హట్టిలో నిల్వ ఉన్న దుంగలు ఎవరివని ఆదివాసీలు ఆందోళనకు దిగగా ఈ విషయంపై విచారణ చేపట్టామన్నారు. లభ్యమైన 3దుంగలతో పాటు నిల్వ ఉంచిన 7 టేకు దుంగలు కరీం తరలించినట్లు వెల్లడైయిందని, ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎఫ్ఆర్ఓ పేర్కొన్నారు. పట్టుకున్న మొత్తం కలప దుంగల విలువ రూ. 41 వేలు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రేంజ్ అధికారులు సుజాత, జ్ఞానేశ్వర్, అటవీ సిబ్బంది,పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు అడప రవి

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండలం బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా కొండపల్కల గ్రామానికి చెందిన అడప రవిని నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ గురువారం తెలిపారు.మండల కిసాన్‌మోర్చా కమిటీ నియమించినట్లు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శులు దేవంపల్లి గ్రామానికి చెందిన గాడిచర్ల భూమయ్య, మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర సత్యనారాయణను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి, నియోజకవర్గం నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు, నాయకులు రావుల శంకరాచారి, మియాపురం లక్ష్మణాచారి, బొల్ల శ్రీరాములు, బొమ్మరవెని మల్లన్న, సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, మర్కొండ రమేష్‌పటేల్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సి సబ్‌సెంటర్‌లో ఎంబిబిఎస్ వైద్యుడిని నియమించాలని మంత్రికి వినతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని వేములకుర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌లో ఎంబిబిఎస్ వైద్యుడిని నియమించాలని కోరుతూ మాజీ ఎంపిటిసి మంత్రి హరీష్‌రావు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తించడానికి వైద్యుడు లేక గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడినప్పుడు దగ్గరలోని పట్టణానికి వెళ్ళే ఆర్థిక స్థోమత లేక అనారోగ్యం పాలవుతున్నారాని తెలిపారు. గ్రామస్థుల సంక్షేమం దృష్టా ్య పిహెచ్‌సి సబ్‌సెంటర్‌కి శాశ్వత ఎంబిబిఎస్ వైద్యుడిని నియమించాలని గ్రామస్థుల పక్షాన కోరుతున్నట్లు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## మందమర్రి టోల్‌ప్లాజా సమస్యను పరిష్కరించాలని
# విప్ బాల్క సుమన్‌కు వినతిపత్రం

ప్రభాతవార్త : ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో



కొత్తగా ఏర్పడిన మందమర్రి టోల్‌ప్లాజా వద్ద ప్రైవేటు విద్యాసంస్థల బస్సులకు టోల్‌టాక్స్ కలెక్టర్ చేస్తున్నారని, 20 కిలోమీటర్ల పరిధిలోని పాఠశాలల బస్సులు లోకల్ పరిధిలోకి వస్తాయి. లోకల్ పరిధిలోకి వచ్చే అన్ని రకాల వాహనాలకు టోల్ మినహాయింపు ఇచ్చేందుకు కృషిచేయాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో చెన్నూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు రాపోల్ విష్ణు వర్ధన్ రావు, వారి బృంధం కలిసి వినతిపత్రం అందజేశారు. మంచిర్యాల, మందమర్రి పట్టణాల నఉంచి రోజుకు సుమారు 50 మంది విద్యాసంస్థల బస్సులు టోల్‌ప్లాజా అవతల ఉన్న గ్రామాల విద్యార్థులకు విధ్యనందిస్తున్నాయని, అతి తక్కువ ఫీజులతో ఉన్నత విద్యను అందించే ధ్యేయంతో మా బడ్జెట్ పాఠశాలలు పనిచేస్తున్నాయని, విద్యాసంస్థలకు నడిచే బస్సులు, కమర్షియల్ వెహికిల్స్ కిందికి రావని, అంతేకాకుండా విద్యార్థుల నుంచి అతి తక్కువ బస్సుఫీజు కలెక్టర్ చేస్తూ చక్కటి విద్యను అందిస్తున్నామని, కావున టోల్‌ప్లాజాకు 20 కిలోమీటర్లలోపు తిరిగే స్కూల్ బస్సులకు టోల్‌టాక్స్ మినహాయింపు ఇప్పించాలని విష్ణువర్ధన్ కోరారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియ ( ఎన్‌హెచ్‌ఏఐ) వివిధ ప్రాంతాలైన నిజామాబాద్, ఇతర ప్రాంతాలలో పాఠశాల బస్సులకు మినహాయింపు ఇస్తున్నారని బాల్క సుమన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సుమన్ వెంటనే టోల్ ప్లాజా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వారం రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల జాతీయ అధ్యక్షులు కుల భూషణ్ శర్మ పాల్గొని దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలను బాల్కసుమన్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్‌రావు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి శేషరావు, సాదుల మధుసూదన్, రాష్ట్ర నాయకులు కస్తూరి పద్మ చరణ్, దామెర్ల సిద్దయ్య, కోరం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు రాంవేణు, కరుణాకర్‌రెడ్డి, మాధవన్, పి.తిరుపతిరెడ్డి, సి.హెచ్.విక్రమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామా గ్రామాన బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ప్రతి బిజెపి కార్యకర్త గ్రామా గ్రామాన బిజెపి బలోపేతానికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకై కృషి చేయాలని చేయాలన్నారు. ఖచ్చితంగా ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ గెలుపు దిశగా నిలిచి జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, మండల ఇంచార్జి సాంబారి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు గుయ్య శ్రీశైల మల్లేష్, గడ్డం నీవన్, నాయకులు నాగరాజు, బండారి వెంకటేష్, సుదగోని శ్రీనివాస్, ఎర్ర రాజు, సాయన్న, భూమేష్, నరేష్, శ్రీను, భూమగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలి

**-ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంను పూరి ్త స్థాయిలో నిర్మాణం చేపట్టాలని కోరుతూ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్‌రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్యలు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పట్టణంలోని ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం గత నాలుగు సం.ల క్రితం ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి నిధుల ద్వారా నిరా ్మణం చేపట్టగా నిదులు సరిపోక అట్టి శిక్షణ కేంద్రం అసంపూర్తి దశలోనే ఉండిపోయిందని ఇట్టి శిక్షణ కేంద్రంకు నిధులు కేటాయించి పూర్తి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండలాధ్యక్షుడు జరుపుల గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి సుదిగారాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఐడిసి చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాలచారి

ముధోల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (టిఎస్ఐడిసి) చైర్మెన్‌గా మాజీ కేంద్ర మంత్రి,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సముద్రాల వేణుగోపాలచారి గురువారం హైదరాబాద్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న వేణుగోపాలచారికి కీలకమైన ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ పదవి లభించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో మాజీ జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ముధోల్ మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడిఏ పీవోను కలిసిన నాయకులు

జైనూర్,ప్రభాతవార్త :



ఊట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు నాయకులతో కలిసి ఐటీడీఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీటీడివో దిలిప్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడావి భీంరావు, నాయకులు ఉన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాకే ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు





**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి తెరాస ఆవిర్భావం నుండి పనిచేశామని, తాను ఆరుసార్లు విజయం సాధించానని, కొప్పుల ఈశ్వర్ సైతం ఆరుసార్లు విజయం సాధించారని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్ నిరంతరం కృషిచేస్తున్నారని, తాను చేస్తున్న అభివృద్ధిలో తనవంతు సైతం సహకారం అందిస్తానని పేర్కొన్నారు. గత పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ బాధితులకు డయాలసిస్ జరగాలంటే హైదరాబాద్ వెళ్లాల్సి న పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు దయాలసిసెస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురిలో ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో 50 పడకల ఆసుపత్రి త్వరలో పూర్తికానుందని, దాంతో వంద పడకల ఆసుపత్రిగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. పుష్కరాల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ధర్మపురికి రావడం జరిగిందని, గతంలో ధర్మపురి క్షేత్రంలో కేవలం



సందులు, పందులు మాత్రమే దర్శనమిచ్చేవని, ప్రస్తుతం రోడ్లు డివైడింగ్‌తో పాటు అన్ని అభివృద్ధి పనులు జరగాయని, పందులు సైతం ఎక్కడా కనిపించడం లేదని, అభివృద్ధి పనులను చూసి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అభినందించారు. గత ప్రభుత్వాల్లో దేవాలయ నిధులను ప్రభుత్వాలు ఇతర పనులకు వాడుకునేవని, ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో దేవాలయ నిధులను అభివృద్ధి చేయడం జరుగుతుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారని, అలాగే వ్యవసాయ సాగు కోసం నిర్మించిన ప్రాజెక్టులకు సైతం దేవుళ్ల పేరు పెట్టారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఉద్దేశిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిల సంఖ్య పెంచాలని, వాటిలో నార్మల్ డెలివరీలు ఎక్కువ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అందుకు గర్భిణీలకు మొదటి నుండి కౌన్సిలింగ్ ఇవ్వాలని పేర్కొన్నారు. అంతకు ముందు మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించి స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ నేతకాని వెంకటేష్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ గుగులోతు రవి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, డిఎంహెచ్‌వో శ్రీధర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ధర్మపురి, బుగ్గారం ఎంపీపీలు చిట్టిబాబు, రాజమణి, జడ్పీటీసీ సభ్యులు అరుణ, రాజేందర్, ఏఎంసి చైర్మన్ రాజేష్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు : మంత్రి హరీష్‌రావు

- బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై కక్ష సాధింపు
- ప్రజల, మతాల మధ్య చిచ్చు పెడుతున్న పార్టీ బీజేపీ
- తెలంగాణ వచ్చాక వైద్య, ఆరోగ్యశాఖ ముఖచిత్ర మారింది
- కిడ్నీ సంబంధిత రోగులకు డయాలసిస్ సెంటర్‌లు
- జిల్లాకు ఒక వైద్య కళశాల - వైద్య, ఆరోగ్యంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి
- 2023వ సంవత్సరంను ఉద్యోగ తెలంగాణగా మార్చింది



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకలే బీజేపీ నాయకులు అర్ధరహితమైన విమర్శలు చేస్తున్నారని ఆర్థికశాఖ, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. పట్టణంలోని హాజిపురలో బస్తీ దవాఖానా, ప్రభుత్వ ఆస ్పత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. ముందుగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పక్షాన పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్లలోని 30పడకల ఆస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా మార్చేందుకు రూ. 20కోట్లతో శంఖుస్థాపన చేసుకున్నామని, కిడ్నీ సంబంధిత రోగులకు కోసం ఉచిత డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించుకున్నామన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు తెలంగాణలో మూడు డయాలసిస్ సెంటర్‌లు ఉంటే ఇప్పుడు 122సెంటర్‌లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరువతో నియోజకవర్గానికి ఒక డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. గత పాలకులు కరీంనగర్‌కు ఒక మెడికల్ కళాశాల, ఒక డయాలసిస్ సెంటర్, ఒక ఐసీయూ సెంటర్‌లను ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం 157ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఇసే ్త తెలంగాణకు ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వలేదన్నారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఎందుకు తెలంగాణ మెడికల్ కళాశాల తేలేకపోయాని, మీ బీజేపీ ప్రభుత్వం ఇవ్వకున్నా మా ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల, రామగుండం జిల్లాలకు మెడికల్ కళాశాలు ప్రారంభించామని, మరో విద్యాసంవత్సరంలో కరీంనగర్, సిరిసిల్లా జిల్లాలకుసైతం రెండు మెడికల్ కళాశాలలు ప్రారంభించబోతున్నామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 4 మెడికల్ కళాశాలలు రావడం ఒక గొప్ప చారిత్రక నిర్ణయమన్నారు.



తెలంగాణలో మొత్తం ఐసీయూ బెడ్‌లు 200లుంటే ఈ రోజు 6వేల ఐసీయూ బెడ్‌లు అందించి అత్యవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పాలిట్యూకేర్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ప్రతి జిల్లా కేంద్రంలో పాలిట్యూకేర్ పెట్టి బాధితులకు ఉచితంగా వైద్య సేవలు అందించే కార్యక్రమం చేస్తున్నామన్నారు. కోరుట్లలో వంద పడకల, జగిత్యాలలో 5వందల పడకల, ధర్మపురిలో 50పడకల ఆస్పత్రిని, నంది మేడారం, పెద్దపల్లిలో, హుజురాబాద్, హుస్నాబాద్‌లలో వంద పడకల ఆస్పత్రి, సిరిసిల్లా మెడికల్ కళాశాల రాబోతుందన్నారు. నూతన సంవత్సర కానుకగా తెలంగాణలో 950మంది డాక్టర్‌లను నియామకం చేసుకున్నామని, అందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 90మందిని వైద్యులను ఇచ్చామని, అందులో జగిత్యాల జిల్లాకి 22, పెద్దపల్లికి 25మంది, కరీంనగర్‌కు 23, సిరిసిల్లా జిలాకు 20కొత్త డాక్టర్ ఉద్యోగాల్లో జాయిన్ అయ్యారన్నారు. నీతిఆయోగ్ లెక్కల ప్రకారం తెలంగాణ వన్ ఆఫ్ ది బెస్ట్ పరా ్ఫమెన్స్ స్టేట్ ఇన్ హెల్త్ సెక్టార్‌గా గుర్తించిందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖలో తెలంగాణ వచ్చినప్పటికీ నుండి నేటి వరకు 6341డాక్టర్‌లు, 7600వందల స్టాఫ్ నర్స్‌లు, 5192ఫారా మెడికల్ సిబ్బంది, 1900మంది ఇతర సిబ్బందిని మొత్తం 21వేల 2వందల మందిని కొత్తగా నియమించామన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వ హయంలో 6శాతం ఉన్న నిరుద్యోగ శాతం 8.3శాతం పెరిగిందని, తెలంగాణలో మాత్రం 4.1నిరుద్యోగ రేట్ ఉందన్నారు. 40లక్షల మందికి ఆసరా పెన్షన్‌లు అందిస్తున్నామని, రైతులకు రైతు బందు కింద పెట్టుబడి ఆర్థికసహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నిరుద్యోగుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇస్తూ 2023సంవత్సరంను ఉద్యోగ తెలంగాణగా మార్చిందన్నారు. దేశాన్ని నిరుద్యోగ భారత్‌గా మార్చి ప్రభుత్వం మీదైతే ఉద్యోగ తెలంగాణగా మార్చిన ఘనత మాదని, రాబోయే రోజుల్లో మొత్తం 81వేల ఉద్యోగాలు నియమాకాలు చేస్తామన్నారు. కాళేశ్వరంతో ప్రాజెక్టతో సాగుకు ప్రభుత్వం సమృద్ధిగా జలాలు అందిస్తుందని, సాగు, తాగునీరుతో ప్రజలకు, రైతులకు సమృద్ధిగా జలాలు అందిస్తున్నామన్నారు. ఆస్పత్రి నూతన భవనం ప్రారంభం కాగానే మిగితా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పేద ప్రజల సుస్తి నయం చేసేందుకు బస్తి దవాఖాలు ప్రారంభించామని, జగిత్యాల జిల్లాకు 6 బస్తీ దవాఖానాలు ఇచ్చామని, ఇప్పటికే 3 ప్రారంభించామని, ఎఎన్ఎం సబ్ సెంటర్‌ను పల్లె దవాఖానాలుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు.

## రామగుండం నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ స్థాయిలో జరిగిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను గురువారం హైదరాబాద్‌లోని ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డిలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ఆవిష్కరించారు. రామగుండం నియోజక వర్గ మరింత అభివృద్ధికి సహాయ, సహాకారాలు అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చందర్‌తోపాటు పలు నియోజక వర్గాల ఎమ్మెల్యేలు ఉన్నారు.

## ధర్మపురి క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి పుణ్యక్షేత్రమైన, కొన్ని సార్లు వేలాదిమంది భక్తులు క్షేత్రాన్ని సందర్శిస్తుంటారని, పుణ్య క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం క్షేత్రంలో చాలా అభివృద్ధి పనులు జరిగాయని గతంలో గోదావరి నదికి మురికి నీరు కలవడం పెద్ద సమస్యగా ఉండేదని దాన్ని కోట్లాది రూపాయలు వెచ్చించి మురికి నీరు కలవకుండా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం క్షేత్రంలో రోడ్ల నిర్మాణంతో సౌకర్యంగా మారిందని, అందకు చాలా మంది స్థానిక ప్రజలు సహకరించారని పేర్కొన్నారు. టెంపుల్ సిటీ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వందకోట్లు మంజూరు చేశారని, వాటిలో 68 కోట్లు దేవస్థానం అభివృద్ధి కోసం కేటాయించడం జరుగుతుందని, మిగతా నిధులు రోడ్లు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తూ అన్ని సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారివెంట అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## మన ఊరు మనబడి పనులను త్వరతగతిన పూర్తిచేయాలి డీఈవో మాధవి



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం కింద నూతన పాఠశాల నిర్మాణాలను చేపడుతుందని పనులను త్వరతగతిన పూర్తిచేయాలని పెద్దపల్లి విద్యాధికారి మాధవి అన్నారు. గురువారం ఎలిగేడు మండలం ధూళికట్ట ఎంపీపీ ఎస్ రాములపల్లె ఎంపీపీ ఎస్ గ్రామాల్లో మన ఊరు మనబడి కింద చేపట్టనున్న పనులను పరిశీలించారు. భవనాలను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులు చేపట్టి పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. డీఈవో వెంట సుల్తాన్‌పూర్ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, ఉపాధ్యాయులు సిఆర్పి ఉన్నారు.

## నేడు గుండారంకు జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** నేడు కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామానికి జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రానున్నారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నూతనంగా నాటిన వ్యవసాయ క్షేత్రంలో రైతులతో మీటింగ్ నిర్వహించి విలువైన సూచనలు, సలహాలు, ఆయిల్ పామ్ తోటల విశిష్టత గురించి వారు వివరిస్తారని, రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎఓ బండి ప్రమోద్ కుమార్ కోరారు.